RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 146 | ఆదివారం, 15 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

# బడి.. పెట్టుబడి

- బహుముఖ ప్రతిభకు కేంద్రాలుగా గురుకులాలు!
- విద్యాశాఖను నేనే చూస్తున్నా.. గాడిన పెడతా
- రూ.21 వేల కోట్లు ఇచ్చాం.. మరింత పెంచుతాం
- విద్యార్థుల మృతిపై ఆత్మ పరిశీలన అవసరం
- పిల్లలతోనే భోజనశాల నిర్వహణ కమిటీలు
- చరిత్రలో లేనంతగా డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు
- చిలుకూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో
- ఉమ్మడి ఆహార ప్రణాళిక ప్రారంభంలో సీఎం రేవంత్




రంగారెడ్డి అర్బన్/మొయినాబాద్, డిసెంబరు 14: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలను బహుముఖ ప్రతిభకు కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల కోసం చేస్తున్న ఖర్చును భవిష్యత్తు తరాల నిర్మాణానికి పెడుతున్న పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. ఈ పెట్టుబడి తెలంగాణను బలోపేతం చేస్తుందని, అభివృద్ధి వైపు నడిపిస్తుందని, రాష్ట్ర ప్రతిష్ఠను నిలబెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి శనివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో కామన్ డైట్ ప్లాన్‌ను (ఉమ్మడి ఆహార ప్రణాళిక) ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయించామని, భవిష్యత్‌లో ఇంకా నిధులు పెంచుతామన్నారు. విద్యాశాఖను గాడిలో పెట్టేందుకు ఆ శాఖను తానే స్వయంగా చూస్తున్నానని తెలిపారు. 'రానున్న రోజుల్లో నేను ఎక్కడికెళ్లినా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను సందర్శిస్తా. పిల్లలతో మాట్లాడుతా. భోజనాన్ని పరిశీలిస్తా. ఎవరైనా తప్పిదాలకు పాల్పడితే వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. గురుకులాల విద్యార్థులు అనాథలు కాదు.. వాళ్లు రాష్ట్ర సంపద. వారికి నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విద్యార్థులతో మెస్ మేనేజ్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని, వారు తినే ఆహారాన్ని వాళ్లే పర్యవేక్షించే వీలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 1971లో ఉమ్మడి రాష్ట్రంలో పీవీ నరసింహారావు మొట్టమొదటిసారి రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుకున్న వాళ్లు ఎంతోమంది గొప్పగా రాణించారని.. ఐఏఎస్, ఐపీఎసలుగా ఎంపికయ్యారని.. బుర్రా వెంకటేశం ఐఏఎస్, మహేందర్ రెడ్డి ఐపీఎస్.. రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులే అని చెప్పారు. విద్యావ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి, విద్యా ప్రమాణాలు పెంచాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. పెరిగిన ధరలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచుతున్నామని.. దేశ చరిత్రలో ఒకేసారి ఇంత మొత్తం పెంచడం ఎక్కడా జరగలేదని రేవంత్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంట్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 11 వేల ప్రైవేటు స్కూళ్లలో 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో చదువు చెప్పే వారికి ప్రభుత్వ ఉపాధ్యాయుల కంటే ఎక్కువ అర్హతలున్నాయా అని ప్రశ్నించారు.

బహుముఖ ప్రజ్ఞాశాలులుగా విద్యార్థులను మనం ఎందుకు తయారు చేయలేకపోతున్నాం? ఈ దిశగా మనం ఎందుకు ఆలోచించొద్దు? ఇది మన బాధ్యత కాదా? అని ప్రశ్నించారు. పిల్లలు మట్టిలో మాణిక్యాలని.. వారిలో ఉన్న బహుముఖ ప్రజ్ఞను గుర్తించాలని సూచించారు.

## ఫోన్ ట్యాపింగ్, లగచర్ల కేసుల్లోనూ కేటీఆర్‌కు నోటీసులు

- ఒకదాని తర్వాత మరోదానికి ప్రణాళిక!
- ఫార్ములా–ఈపై వచ్చే వారమే కేసు?
- అల్లు అర్జున్ అరెస్టు అందరికీఓ ఝలక్



హైదరాబాద్, డిసెంబరు 14 కేటీఆర్ పేరు వినవస్తున్న అన్ని కేసుల్లోనూ త్వరలో ఆయనపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఫార్ములా–ఈ రేసు కేసులో కేటీఆర్‌పై ముందుకు కదలడానికి ఏసీబీకి గవర్నర్ నుంచి ఆమోదం లభించడంతో ఆయన పాత్ర ఉందని చెబుతున్న ఇతర కేసుల్లోనూ పోలీసులు తదుపరి చర్యలు ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ పేరు ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్‌లో లేదు. కానీ, అరెస్టయిన పోలీసు అధికారి ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా ఎప్పుడైనా కేటీఆర్ తదితరుల పేర్లు జత చేసే అవకాశం రాష్ట్ర పోలీసులకు ఉంది. అలాగే, లగచర్ల కేసులోనూ ఇప్పటికే అరెస్టయిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ స్థానిక నేత సురేష్ వాంగ్మూలాలు, ఫోన్ కాల్స్ వివరాలు, ఇతర సాంకేతిక ఆధారాలతో కేటీఆర్ పేరును నిందితుల జాబితాలో చేర్చే అవకాశం ఉంది. ప్రజాప్రతినిధుల అవినీతికి సంబంధించిన కేసుల్లో మాత్రమే గవర్నర్ అనుమతి అవసరం.

## ఉద్యమ సమయంలో నుంచి ఉన్న తెలంగాణ తల్లినే ఆరాధిస్తాం

### తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




హైదరాబాద్ : ఉద్యమకాలం నాటి నుంచి తెలంగాణ తల్లినే తాము ఆరాధిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహాలను గ్రామ గ్రామానా ప్రతిష్ఠించే కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. బతుకమ్మ అగ్రవర్ణాల పండుగ అన్న వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ జాతికి కాంగ్రెస్ పార్టీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం, బతుకమ్మను కించపరిచే విధంగా కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యలు చేయడం నేపథ్యంలో తెలంగాణ అస్తిత్వంపై శనివారం నాడు తెలంగాణ జాగృతి సంస్థ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... సమావేశంలో వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా పలు తీర్మానాలు ఆమోదించామని చెప్పారు. ఆమోదించిన తీర్మానాలు: "ఒక చేతిలో జొన్నకర్ర, మరొక చేతిలో బతుకమ్మ ధరించిన తెలంగాణ తల్లి వైభవంపై పద్యాలు, కవితలు రచించి పుస్తకాలు వెలువరిస్తాం. పిల్లలు వాడే నోట్ బుక్స్, రైటింగ్ ప్యాడ్స్ అన్నింటిపై తెలంగాణ తల్లిని ముద్రించి పిల్లలకు ఇచ్చే ప్రయత్నం చేస్తాం. తెలంగాణ తల్లికి ఆరాధనతో కార్యక్రము మొదలుపెట్టే సంప్రదాయాన్ని ఇకముందూ కొనసాగిస్తాం. ప్రస్తుతం రేవంత్ రెడ్డి రూపొందించిన విగ్రహానికి కాంగ్రెస్ మాతగా నామకరణం చేస్తూ తీర్మానం."మన సంస్కృతిపై దాడి జరుగుతుంటే ప్రతీ ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. తెలంగాణ తల్లిపై ప్రేమ లేదు కాబట్టి సీఎం రేవంత్ రెడ్డి రూపం మార్చారని విమర్శించారు. తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను చూస్తే తెలంగాణ సమాజాన్ని చూసినట్లుంటుందని అన్నారు. "అందరం కలిస్తేనే ఒక అందమైన బతుకమ్మ అవుతుంది... అందరం కలిస్తేనే అందమైన సమాజం అవుతుందన్న సందేశం ఇచ్చేది బతుకమ్మ. అలాంటి బతుకమ్మ తెలంగాణ తల్లి చేతిలో లేకపోతే తెలంగాణ సమాజంలో స్నేహశీలత, సుహృద్భావం ఎలా కనిపిస్తుంది ?" అని ప్రశ్నించారు. మన అస్తిత్వాన్ని దెబ్బతీసే ధైర్యం ఎవరికీ లేదని, కానీ అటువంటి ప్రయత్నాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అవసరం మనకు ఉందని స్పష్టం చేశారు. ఉనికి, సంస్కృతిపై దాడి జరుగుతుంటే మాట్లాడకపోతే చరిత్ర మనల్ని క్షమించదని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ పునర్నిర్మాణంపై రేవంత్ రెడ్డి ఎక్కడా లేరని గుర్తు చేశారు. తెలంగాణ పునర్నిర్మాణ సమయంలో రేవంత్ రెడ్డి కేసీఆర్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర చేశారని, ఉద్యమకాలంలో ఉద్యమకారులపై తుపాకి ఎక్కిపెట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. బతుకమ్మ పూర్తిగా బహుజన కులాల పండుగ: దేశపతి శ్రీనివాస్బతుకమ్మ పూర్తిగా బహుజన కులాల పండుగ అని, అగ్రవర్ణాల పండుగ కానేకాదు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ స్పష్టం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి కేవలం తెలంగాణ తల్లిపైనే కాకుండా బతుకమ్మపై కూడా దాడి చేస్తున్నారని విమర్శించారు. ఆదిమ సంస్కృతి నుంచి వచ్చిన బతుకమ్మ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమని చెప్పారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణపై జరిగిన దాడి కన్న ఇప్పుడు ఎక్కువగా జరుగుతోందని, కొంత మందిలో ఇంకా సమైక్యవాదపు పోకడలు పోలేదని ఆరోపించారు. ఇది కేవలం తెలంగాణ తల్లిపై దాడి కాదని, మలిదశ తెలంగాణ ఉద్యమ చరిత్రను చెరిపివేయాలన్నది రేవంత్ రెడ్డి కుట్ర అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కనీసం జై తెలంగాణ అనడమే ఇష్టం లేదని, పొరపాటున ఒక్కసారి కూడా జై తెలంగాణ అని సీఎం అనడం లేదని విమర్శించారు. తెలంగాణ అమరుల స్థూపం వద్దకు కూడా సీఎం రేవంత్ రెడ్డి వెళ్లడం లేదని చెప్పారు. చార్మినార్ ను, కాకతీయ కళాతోరణాన్ని రాచరిక చిహ్నాలని సీఎం అనడం సరికాదని సూచించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఉద్యమం చేయడానికి ప్రేరేపించింది తెలంగాణ తల్లి అని, తెలంగాణ తల్లి కోదండరాంను జేఏసీ చైర్మన్ ను చేసింది, కేసీఆర్ ను నాయకుడిని చేసిందని వివరించారు. అందరి గుండెల్లో ముద్రించుకొని ఉన్న తెలంగాణ తల్లిని మార్చడం దారుణమని అన్నారు. రేవంత్ రెడ్డి కిరీటం పెట్టుకోవచ్చుటా కానీ తెలంగాణ తల్లికి మాత్రం కిరీటం ఉండవద్దా ? అని ప్రశ్నించారు. ప్రాచీన శిల్ప సంపద నుంచి పుట్టింది తెలంగాణ తల్లి అని వివరించారు. శిల్ప శాస్త్రం ప్రకారం కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేయించారు: ఎమ్మెల్సీ వాణిదేవిబీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణిదేవి మాట్లాడుతూ... కేసీఆర్ పాలనలో తెలంగాణ స్వర్ణయుగాన్ని తలపించిందని, కానీ ఏడాది కాంగ్రెస్ పాలన పాత చీకటి రోజులను గుర్తు చేసిందని విమర్శించారు. శిల్ప శాస్త్రం ప్రకారం కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేయించారని, తెలంగాణ తల్లి గొప్పగా ఉండాలి.. కానీ బీదగా ఉండవద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల భావోద్వేగాలను దెబ్బతీయసే కుట్ర చేస్తున్నది ఆరోపించారు. చేతి గుర్తు కోసం తెలంగాణ తల్లిలో బతుకమ్మను మాయం చేశారు: వీ ప్రకాశ్

మాజీ కార్పొరేషన్ చైర్మన్ వీ ప్రకాశ్ మాట్లాడుతూ... చేతి గుర్తు కోసం తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను మాయం చేశారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని, ఈ దుష్టలక్ష్య సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లిని కూడా వదిలిపెట్టలేదని విమర్శించారు.

## ముఖ్యమంత్రి నిర్లక్ష్యంతోనే విద్యార్థులకు కష్టాలు

హైదరాబాద్: మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కావాలి..? ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి..? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బిఆర్ఎస్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలసి నేడు హరీశ్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ, గురుకులల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని అన్నారు.. కలుషిత ఆహారం విద్యార్థుల ప్రాణాలను బలిగొంటుందని , రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదన్నారు. విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి అయినప్పటికీ ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం కొట్టిచ్చినట్లు కనిపిస్తున్నదన్నారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయని మండిపడ్డారు.

## పులి దాడి చేసిన ఘటనపై మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి

ఆదిలాబాద్ జిల్లా బజార్హాత్నూర్ మండలం డెడ్రా గ్రామంలో అర్క భూంబాయి (52) అనే మహిళ పై చిరుత పులి దాడి చేసి గాయపర్చిన ఘటన పట్ల మంత్రి సురేఖ దిగ్భ్రాంత్రి వ్యక్తం చేశారు. అటవీశాఖ పిసిసిఎఫ్ డోబ్రియాల్ తో ఫోన్ లా మాట్లాడి చిరుత దాడికి సంబంధించిన వివరాలు ఆరా తీశారు. మహారాష్ట్రకు సరిహద్దుగా వున్న ఈ గ్రామంలో ఉదయం వ్యక్తిగత పనుల నిమిత్తం గ్రామం చివరకు వెళ్ళిన మహిళ పై చిరుత దాడి చేసినట్లు పిసిసిఎఫ్ మంత్రికి తెలిపారు. ఈ చిరుత మహారాష్ట్ర సరిహద్దు నుండి ఆదిలాబాద్ లోకి ప్రవేశించినట్లు తెలిపారు. పశువుల మంద మేత మేస్తున్న సమయంలో వాటి పై దాడి చేయబోయిన చిరుత, మహిళ కదలికలను గుర్తించి అకస్మాత్తుగా దాడి చేసినట్లు పిసిసిఎఫ్ మంత్రి సురేఖ గారికి వివరించారు. గాయపడిన మహిళలను వెంటనే ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. పూర్తిగా కోలుకున్నాక డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపిస్తామని డాక్టర్లు తెలిపినట్లు పిసిసిఎఫ్ మంత్రికి వివరించారు. ఇప్పటికే వారికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందించినట్లు స్పష్టం చేశారు. చిరుత దాడి నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, చిరుత కదలికల పై నిఘా పెట్టాలని మంత్రి సురేఖ పిసిసిఎఫ్ ను ఆదేశించారు.

## అల్లుఅర్జున్ అరెస్టులో ప్రభుత్వం జోక్యం లేదు

మంత్రి సీతక్క

హైదరాబాద్ డిసెంబర్ 14 : సిని నటుడు అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంపై మంత్రి సీతక్క స్పందించారు. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అల్లుఅర్జున్ అరెస్టులో ప్రభుత్వం జోక్యం లేదన్నారు. అల్లు అర్జున్ అరెస్ట్ చట్టప్రకారమే జరిగిందని.. మాకెలాంటి కక్ష లేదని చెప్పారు. అల్లు అర్జున్ భార్య తరుపున సీఎం రేవంత్‌రెడ్డికి బంధుత్వం ఉందిని..ఈ విషయంలో ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని చెప్పారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, చట్టం ముందు అందరూ సమానమేనని అన్నారు.కాగా, పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాట కేసులో శుక్రవారం చిక్కడపల్లి పోలీసులు అల్లుఅర్జున్ అరెస్టు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ తరలించారు.. అక్కడ నుంచి వైద్య పరీక్షల కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ఆ తర్వాత నాంపల్లి కోర్టులో హాజరు పర్చగా.. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో హైకోర్టును ఆశ్రయించగా.. సుదీర్ఘ వాదనల తర్వాత అల్లుఅర్జున్ కు 4 వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, బెయిల్ ప్రాసెస్ లేట్ కావడంతో నిన్న ఆయన చంచల్ గూడ జైలులోనే ఉండాల్సి వచ్చింది. శనివారం ఉదయం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు.

# సంపాదకీయం

## భూస్వామ్యమా... పెట్టుబడిదారి విధానమా

భారతదేశ వ్యాపితంగా ఫ్యూడలిజం, అర్ధ ఫ్యూడలిజం, భూస్వామ్య దోపిడీ మటుమాయం పోయిందని, ఉన్నది దేశంలో పెట్టుబడిదారి విధానం మాత్ర మేనని, రాజకీయంగా నమ్మేవారు ఉన్నారు. అదేసమయంలో అర్ధవలస, సామ్రాజ్యవాద దోపిడీ లేదు, లేని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట మంటూ హెద్దేవ చేస్తున్నవారున్నారు. ఈదేశంలో ప్రస్తుత విప్లవదశ సోషలిస్టు విప్లవదశ మాత్రమేనని సిద్ధాంతీకరిస్తు న్న కమ్యూనిస్టు మేదావులు (1947 ) దశాబ్దాలకాలంగా వుంటూ వస్తున్నా రు. అందుకు సంభందించిన వారి సిద్ధాంతాలు రాజకీయాలు వారికి ఉన్నాయి. అయితే దేశంలోని వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉండడం తో, వారి సిద్ధాంతాలు సరైనవిగా ధ్రువ పరచడంలేదన్నది మా అభిప్రాయం. అభివృద్ధి చెందిన యూరప్ పెట్టుబడిదారి దోపిడీవర్గ సమాజానికి వర్తించే మార్క్సిస్టు మౌలిక సూత్రాలను, ఎత్తు గడలను తీసుకు వచ్చి అర్ధవలస, అర్ధ ఫ్యూడల్ భూస్వామ్య వెనుకబడినసమాజాలకు వర్తింప చేయాలనుకో వడం అభివృద్ధి చెందిన మార్క్సిస్టు - లెనినిస్ట్ వ్యతిరేక సిద్ధాంతం. భారత దేశంలో అస్తిత్వ, కుల ఉద్యమాలు, సోషలిస్టు విప్లవ నినాదాలు తక్షణం వర్గపోరాట కర్తవ్యాలను నుండి ప్రజల ను దారిమళ్లించి, సామాజిక విప్లవాన్ని మరో వంద సం : రాలపాటు వాయిదా వేసే సామ్రాజ్యవాద అనుకూల పాలక వర్గాల కుట్ర సిద్ధాంతాలలో భాగమే. అందుకు భిన్నంగా ఎంగెల్స్ ప్రతిపాదిం చిన " శాస్త్రీయ సోషలిజం " నిర్మాణ సూత్రాలు ఉన్నాయి. అభివృద్ధి చెంద న పెట్టుబడిదారి దేశాల్లో పెట్టుబడి దారి బూర్జువా వర్గాన్ని కార్మిక వర్గం బలప్రయోగం ద్వారా కూలద్రోసి, కార్మి కవర్గ రాజ్యం, నాయకత్వంలో తమ, తమదేశాల నిర్దిష్ట పరిస్థితులకు అను గుణ్యంగా చేపట్టేనిర్మాణ రూపవేసోషల లిస్టు విప్లవం. " శాస్త్రీయసోషలిజం " అర్ధవలస, అర్ధ ఫ్యూడల్ భూస్వామ్య దోపిడీ వ్యవస్థ గలమన సమాజాన్ని కూల ద్రోయడానికి కార్మికవర్గ నాయక త్వంలో, ప్రధానంగా రైతాంగంపాల్గొనే బూర్జువా స్వభావం గల " జనతా ప్రజా తంత్ర విప్లవాన్ని " మొదటగా పరిపూర్తి చేయాలి. కార్మికవర్గ రాజ్యాధికారం స్థాపించిన తరువాత వారి నాయక త్వంలో సోషలిస్టు నిర్మాణం జరగాలి. శాస్త్రీయ సోషలిస్ట్ సమాజ నిర్మాణ క్రమం ఇది. ప్రపంచ విప్లవానుభవం ఇదే సూచిస్తున్నది. అభివృద్ధి చెందిన యూరప్ పెట్టుబడిదారి సమాజాల్లోని కార్మికవర్గం స్వతంత్రమైనది. అర్ధవలస, అర్ధఫ్యూడల్ భూస్వామ్య దోపిడీ వ్యవ స్థగల మన సమాజంలోని కార్మికవర్గం " వేతన బానిసత్వం " లో మ్రగ్గి పోతు న్నది. ప్రస్తుతం మనదేశంలో సోషలిస్టు విప్లవ నినాదం ఆచరణకు, భౌతిక పరి స్థితులకు అన్వహింప వీలుకాని, అసం బద్ధమైన సిద్ధాంతవాదనలు మాత్రమే నని చెప్పక తప్పదు. అర్ధవలస, అర్ధఫ్యూడల్ భూస్వామ్య దోపిడీ వ్యవస్థ దేశంలో ఏక్కడ వుంది? దీని యొక్క శాస్త్రీయ నిర్వచనం ఏమి టి? ఈదేశంలోని కొందరు మధ్య తరగ తి మేధావి వర్గంలోనూ, మార్క్సిస్టు - లెనినిస్ట్ సిద్ధాంతకర్తల్లోనూ తరుచూ వస్తున్న ప్రశ్న. గమనించాల్సిన అంశం ఏమంటే ! దేశంలో సంస్థానాలు, జమిం దారీ విధానాలు రద్దు చేయబడినాయి. అయితే ! అది ఫ్యూడల్ సంభదాల సారాంశాన్ని రద్దుచేయడం ఎంత మాత్రంకాదు. భూస్వాములు చేతుల్లో భూముల కేంద్రీకరణ ఫ్యూడల్ సంబంధాలలో ప్రధాన రూపం. వ్యవస్థగత రూపమైన కులవ్యవస్థ, కౌలుదారి,వడ్డీవ్యాపారం, మొదలైన ఇతర రూపాలన్ని ప్రధాన వస్తుగత అంశమైన భూమితో ముడిపడిఉన్న అంశాలు. " అర్ధభూస్వామ్యం అంటే, సగం పెట్టు బడిదారి విధానం, మిగిలిన సగం భూస్వామ్య విధానం కాదు. ఫ్యూడల్ వర్గ పాలనలో, ఫ్యూడల్ వ్యవస్థ పరిధి లో ఫ్యూడల్ ఉత్పత్తి సంభందాల ప్రాబల్యం క్రింద పుట్టిపెరిగి అభివృద్ధి చెందుతున్న పరివర్తన దశలోని సమా జాన్నే అర్ధఫ్యూడల్ సమాజమంటాం " ల ఇదివర్ణనకాదు. సైద్ధాంతిక మార్క్సిజం- లెనినిజం, మావో ఆలోచనావిధానం ( కా, డి.వి ) భూస్వాములు అంటే ఎవ్వరు? నిర్దిష్ట నిర్వచనం, రూపం ఏమిటి? పైన పేర్కొ న్నట్లుగా గతంలో లక్షల్లో, వేల ఎకరాల కలిగిన భూస్వావర్గం లేదు. వారంతా పట్టణాల్లో ఫ్యూడల్ పారిశ్రామిక వర్గం గా రూపాంతరం చెందినారు. అయిన ప్పటికీ దేశంలో అర్ధ ఫ్యూడల్ భూస్వా మ్యవర్గం మిగిలేవుంది. వివిధ పాలక పార్టీలలో ప్రధాన నిర్ణయాకపాత్ర ఈ వర్గానిదే " గ్రామీణ ప్రాంతాల్లో తగినంత భూమి కలిగి తానూ, తన కుటుంబం వ్యవసా య ఉత్పత్తి సంభంధమైన కార్యకలా పాల్లో వారి శారీరకశ్రమ పూజ్యం.వారు ఏ విధమైన శారీరక శ్రమల్లో పాల్గొన కుండా పరాన్నజీవులుగా మాత్రమే వుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో దోపిడి వర్గ పార్లమెంటరీ, ప్రాంతీయ పార్టీలకు, పునాది వర్గంగా వీరే వుంటారు. " పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లాపరిషత్, మండల, గ్రామ స్థాయి ఎన్నికల్లో వీరు, లేకవీరి ప్రతినిధులు అభ్యర్థులుగా వుంటారు. సంక్షేమం పేరుతో ప్రభుత్వం ప్రకటించే అనేక పథకాలను సింహభా గం వీరేకొట్టేస్తారు. తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి భూకబ్జా లు, పట్టణాల్లో రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ కంపెనీలు స్థాపించి, పైరవీలతో కోట్లు, లక్షల స్థాయిలో అక్రమంగా డబ్బులు సంపాదిస్తుంటారు. అభివృద్ధి నిరోధక ఫ్యూడల్ సాంస్కృతిక, సాంప్రదాయా లకు ప్రతినిధులుగా, పోషకులుగాను వుండే ఈ వర్గమే " భూస్వామ్య వర్గం "పెట్టుబడి దారి విధానం అంటే, వేతన కూలీల ద్వారా సరుకులను మార్కెట్ అమ్మకం కొరకు ఉత్పత్తిచేసే విధానం.కార్పొరేట్, కాంట్రాక్టు వ్యవసాయం అమల్లో వుండే పారిశ్రామిక పెట్టుబడి దారి దేశాల్లో మాత్రమే ఈ పద్ధతులు అమల్లో వుంటాయి. మన దేశంలో మెజారిటీ పేద, సన్నకారు, మధ్య తరగతి, రైతాంగం తమకున్న చిన్న కమతాలలో పొట్టకు, బట్టకు సరిపో యే పంట ఉత్పత్తి మాత్రమే జరుగు తుంది. స్థానిక మార్కెట్ కమీషన్ ఏజెంట్లు, పురుగు మందుల వ్యాపారు లతో తమ ఆర్థికలావా దేవీలు కొనసా గిస్తారు. ఈ కార్యకలాపాలన్ని అర్ధ ఫ్యూడల్ భూస్వామ్య దోపిడీ వ్యవస్థ యొక్క,ఉత్పత్తి సంభందాల ఫలితమే. భారతరత్న వ్యవసాయ కమీషన్, శాస్త్రవేత్త స్వామినాథన్ 2006 రిపోర్ట్ ప్రకారం భూమీద ఆధారపడే వారి సంఖ్య 58% శాతంగా వుంటే, 2022, 23 నాటికీ ఆ సంఖ్య 47 శాతం పడిపోయింది. ఈ 11 శాతంమంది స్వంత భూములను కోల్పోయి వ్యవసాయ, పట్టణ కూలీలుగా మారిపోయినారు. పట్టణ కూలీలుగా మారిన భూమి లేనిల గామీణ పేదలు పట్టణాల్లో శ్రమదోపిడి దుర్భర జీవితం గడుపుతున్నారు. వీరి ఈ దుస్థితికి కారణం మన దేశంలో పటిష్టంగా కొనసాగుతన్న అర్ధఫ్యూడల్ భూస్వామ్య వ్యవస్థ యొక్క దుష్ఫలి తాలే కారణం. గ్రామీణప్రాంతాల్లో వ్యవ సాయక విప్లవం అభివృద్ధిచెంది దున్నే వానికి భూపంపకం ద్వారా లభిస్తూ వుంటే వీరంతా తిరిగిగ్రామాలబాట పడతారు. 2018 జాతీయ సర్వే శాంపిల్ రిపోర్ట్ ప్రకారం గ్రామీణ కుటుంబాల్లో 54.4 శాతం మందికి సెంటు భూమి లేదు. వీరంతా వ్యవసాయమే తెలిసిన కౌలు రైతులు, గ్రామీణపేదలు. కౌలు రైతులు వ్యవసాయ పెట్టుబడులకు వడ్డీవ్యాపా రుల దగ్గర వెలకు, వేలు అప్పులు చేసి పంటనష్టంతో అవితీర్చలేక దేశవ్యాప్తం గా లక్షలాది మంది ఆత్మహత్యలకు పాలు పడుతున్నారు. మనిషి బ్రతెకే స్వేచ్ఛను హరిస్తున్న ఈ దారుణ పరిస్థి తులకు కారణం మనదేశంలో పాలక వర్గాలు చెక్కుచెదర కుండా కొనసాగి స్తున్న అర్ధ వలస, అర్ధఫ్యూడల్ భూ - స్వామ్య దోపిడీవర్గ పాలనవిధానాలే కారణంగా ఉన్నాయని స్పష్టమౌతుంది. జాతీయ సర్వే శాంపిల్ రిపోర్ట్ ప్రకారం 54 శాతం మంది వ్యవసాయ రంగం మీద అదారపడినారు. సోషలిస్టు సిద్ధాంత కర్తలు 54 శాతం మందినీ సామాజిక విప్లవంలో భాగస్వాముల ను చేయరా ? భూములు లేని గ్రామీణ పేదలను సోషలిస్టు విప్లవంలో ఏవిధం గా సమీకరిస్తారు ? వారిని ఆకట్టుకునే నినాదాలు ఏమిటి ? 54 శాతం మంది గ్రామీణ ప్రాంత శ్రామికవర్గం పాల్గొన కుండా ఏవిప్లవం విజయవంతం కాదు.

**- గోలి కృష్ణ 9441 796451**

# రేవంత్ మార్కు పాలనలో పురోగమిస్తున్న విద్యారంగం

## సంక్షోభం నుండి సంస్కరణల వైపు తెలంగాణ విద్యారంగం



విద్య ఉపాధి హక్కుల కోసం, కోల్పోతున్న నీళ్ల నిధులు నియామకాల కోసం కొట్లాడితేచ్చ కున్న ప్రత్యేక తెలంగాణలో 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పరిపాలనలో విద్యారంగం నిధులు లేక కుదేలు అయింది కేవలం కెసిఆర్ ప్రభుత్వ అట్టహాసాలకు ఆడంబరాలకు విద్యాభివృద్ధి జీవోలలో కాగితాలపై అక్షరాలుగా బడింది కార్పొరేటర్ స్థాయి విద్య పేద మధ్య తరగతి కుటుంబాలకు అందని ద్రాక్ష లాగా మిగిలిన సందర్భంలో లక్షలా దిమంది విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల విద్యా పరిరక్షణ ఆశయాలతో, వారి ఆకాంక్షలను నిలబెట్టడానికి విద్య ఉపాధి అవకాశాలు గగనమవుతున్న సందర్భంలో కత్తుల వంతెన మీద ముందుకు కదులుతూ దొర దురహంకారాన్ని చెల్లు చీటి రాస్తూ అశేష తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా ప్రజా తీర్పుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరిచి సంక్షోభంలో ఉన్న విద్యారంగాన్ని సంక్షేమ పథంలో నడిపిస్తున్న సందర్భంగా మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే -మహాత్మ జ్యోతిబాపూలే మాటలను శిరసా వహిస్తూ మనిషిని మనిషిగా సంస్కరించుకోవడానికి గుణాత్మకమైన, పరిణామాత్మకమైన, ఆచరణాత్మకైన మార్పు కేవలం విద్య ద్వారానే సాధ్యమవుతుంది అని నమ్మి సామాన్యుడికి అందకుండా వినిలాకాశంలో వ్యవహరిన్తున్న కార్పొరేట్ ప్రైవేటు సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా రంగంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి అందరికీ అందుబాటులో విద్య కోసం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్న ఆస్తుల కంటే అప్పులే ఎక్కువగ ఉన్న దృఢ సంకల్పాన్ని కూడగట్టుకుని ముందుకు వెళుతున్న రేవంత్ సర్కార్ విద్య రంగంలో నూతన అధ్యాయానికి తెరతీస్తూ విద్యారంగానికి జీవం పోస్తున్న విషయాన్ని మనందరం గమనిస్తూనే ఉన్నాం రాష్ట్ర మంత్రివర్గంలో విద్యాశాఖ కు ప్రత్యేకంగా మంత్రి లేకపోయినా స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యాశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తూ ఎక్కడ అవినీతి మరకలు లేకుండా అక్రమాలకు తావు లేకుండా విద్యా సంవత్సరం పూర్తి అయ్యేవరకు అన్ని రకాల పరీక్షలను సజావుగా సకాలంలో నడిపి ఎటువంటి లీకులు లేకుండా ఫలితాలు విడుదల చేసి ప్రజా ప్రభుత్వంలో విద్యారంగానికి సంపూర్ణ న్యాయం చేశారు

నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేనాటికి ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు వాటి నిర్వహణకు సిబ్బంది లేకపోవడం, ప్రభుత్వ పాఠశాలలు అంధకారంలో ఉండడం చూసి అన్ని ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించి ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లలను చీకటి నుండి వెలుగులోకి తీసుకువచ్చి, అరకొరగా ఉన్న భవనాల స్థానంలో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా, మన ఊరు మన బడి కార్యక్రమంలో పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణాలను పూర్తి చేసి అదనంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసి వాటి నిర్వహణకు స్కావెంజర్లను ఇచ్చి విద్యార్థి విద్యార్థినీలకు ఉపాధ్యాయులకు దైహిక బాధలను తీర్చి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి పాఠశాల వాతావరణ విద్యా బోధనకు అనుకూలంగా మార్చి మరింత ఉత్సాహవంతంగా విద్య నేర్చుకోవడానికి మార్గం సుగుమం చేసి క్రమం తప్పకుండా విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (%=దీూఖ%) ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పోషకాహార లోపం, రక్తహీనత, గ్రహణ మొర్రి, అనేక దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న బాలబాలికలను గుర్తించి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా వారికి అందిస్తూ వారి జీవన ప్రమాణాలను పెంపొందిస్తున్న పరిస్థితులను, సంక్షేమ హాస్టల్లో రెసిడెన్షియల్ పాఠశాలలో విస్తృతంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని తీసుకొని 30 ఆరోగ్య సూత్రాలను క్రమం తప్పకుండా ఉదయం ప్రార్థనా సమయంలో వారికి బోధిస్తూ వారిలో గుణాత్మకమైన మార్పును, ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి, వ్యక్తిగత సంరక్ష ను పెంచే విధంగా తీసుకువచ్చిన విధానం పలువురు మేధావులు అభినందిస్తున్న సంగతి మనకు తెలిసిందే

### విద్యారంగం రూపురేఖల్ని మార్చిన బడ్జెట్

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో విద్యారంగ సంస్కరణల కోసం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క గారు అసెంబ్లీ సాక్షిగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో గత ప్రభుత్వాలు లాగా అంకెల గారడే లేకుండా విద్యారంగ మూలాలను గమనిస్తూ, కొఠారి కమిషన్ తో పాటు అనేక విద్యావేత్తల ప్రజా సంఘాల నాయకుల సూచనలతో విద్యావ్యవస్థ అభివృద్ధి కోసం 21,389 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడమే కాకుండా ఎస్సీ ఎస్టీ గురుకుల విద్యాలయాల నిర్మాణాల కోసం 1250 కోట్లు, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ విద్యాలయాల నిర్మాణం కోసం 1546 కోట్లు, పబ్లిక్ స్కూల్ లలో కనీస మౌలిక వసతులు కల్పన కోసం 506 కోట్లు, యూనివర్సిటీలలో సౌకర్యాల మెరుగుపరచడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల కోసం మరో 500 కోట్లు కేటాయించి, 9 సంవత్సరాలలో పెరుగుదల లేకుండా నాణ్యమైన ఆహారానికి దూరమైన సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు 75% మేస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచి సంక్షేమ హాస్టల్ లో పరిస్థితులు మార్చి గత ప్రభుత్వాని కంటే పారదర్శకంగా పాలన అమలు చేస్తున్న సంగతి మనం చూస్తున్నాం.

గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంగా అనేక గందరగోళాలు సృష్టించి పాఠశాల విద్యాశాఖలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను పూర్తి పారదర్శకంగా చేపట్టి విద్యార్థులకు విద్యా సంవత్సరానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పింది, ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే, ఆరు నెలల లోపల ఉపాధ్యాయ అర్హత పరీక్ష, డీఎస్సీ నిర్వహించి జాబ్ క్యాలెండర్ను అమలు చేసి 11 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి రేషనలై జేషన్ లేకుండా, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి సీతక్క చొరవతో అడవిలో కంటైనర్ పాఠశాల ఏర్పాటుచేసి పాఠశాల విద్యా వ్యవస్థను కాపాడి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుతామన్న భరోసా నింపింది ఇది రేవంత్ రెడ్డి పాలనకు నిదర్శనంగా నిలిచింది జాబ్ క్యాలెండర్ లో భాగంగా పదవి విరమణ పొందిన ఉపాధ్యాయ ఖాళీలతో పాటు గతంలో పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి మళ్లీ పరీక్షకు షెడ్యూలు ఇచ్చి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాల విద్యా వ్యవస్థను కార్పొరేట్ ప్రైవేటుకు దీటుగా నిర్వహిస్తామని ప్రజలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని మరొక్కసారి గుర్తు చేసుకుందాం

### విద్యా కమిషన్ ఏర్పాటు

పదేళ్ల కెసిఆర్ పాలనలో అస్తవ్యస్తమైన తెలంగాణ విద్యా వ్యవస్థకు దిశా నిర్దేశం చేసి విద్యారంగంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చే విధంగా విద్యారంగాన్ని పారదర్శకంగా ఉంచడానికి, సాధికారత దిశగా ముందుకు తీసుకువెళ్లడానికి పల్లెల్లో అక్షర జ్ఞానాన్ని ఉన్నత శాస్త్ర సాంకేతిక, వైజ్ఞానిక రంగాలతో ముడివేసి విద్య ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు పెంచడానికి, శాస్త్ర సాంకేతికను వ్యవసాయ, పారిశ్రామిక, సేవల రంగంతో ముడివేసి నిష్ణాతులైన విద్యార్థులను తయారు చేయడానికి, దేశీయా అవసరాలకు, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణానికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడానికి మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి, మరో ముగ్గురు విద్యావేత్తల తో కలిపి ఎన్నికల హామీ ప్రకారం విద్యా కమిషన్ ఏర్పాటు చేసి చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రజా ప్రభుత్వం తీసుకున్నది

అంతేకాకుండా దేశంలో పెరిగిపోతున్న మత, కుల, సామాజిక అంతరాలను తగ్గించడానికి మతసామరస్యత, సోదర భావం, సౌభ్రాతృత్వం అన్నింటికంటే ముఖ్యంగా దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడటానికి విద్యా నైపుణ్యాలు పెంచే విధంగా సామాజిక ఏకీకరణ చేస్తూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాలు ప్రతి నియోజకవర్గానికి ఒకటి దాదాపు 25వేల మందికి సరిపడా మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ విధానాన్ని ప్రతి ఒక్కరూ అభినందించాల్సిన విషయమే

అంతేకాకుండా రాష్ట్రంలో ప్రతి జిల్లాకి ఒక మెడికల్ కాలేజీ, ఆ మెడికల్ కాలేజ్ కి అనుబంధంగా నర్సింగ్ కాలేజీలను, పారామెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తూ ఆరోగ్య తెలంగాణ వైపు తెలంగాణను తీసుకు వెళ్తున్న సందర్భమే కాకుండా ఉన్నత చదువులు పూర్తి చేసి ప్రభుత్వ ప్రైవేటు స్వయం ఉపాధి కోసం ఎదురుచూస్తున్న విద్యార్థి నిరుద్యోగులలో శాస్త్ర సాంకేతిక సామర్థ్యాలను నైపుణ్యాలను పెంచడానికి, ఉత్తమ శిక్షణను అందించి నిష్ణాతులైన అనుభవజ్ఞులైన ఉద్యోగులను తయారుచేయడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి విద్య ఉపాధి అవకాశాల కోసం రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సబాబుగా జరగాలని, స్కిల్ యూనివర్సిటీ ద్వారా శిక్షణ పొంది బయటకు వచ్చినవారు బంగారు తెలంగాణ నిర్మాణానికి పూనుకోవడం ఇది ఉన్నత విద్యాశాఖ లక్ష్యాలను చేరుకోవడమే అవుతుంది


రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్గం ఆలోచనలతో విద్యాశాఖలో సమూలమైన గుణాత్మక, పరిణామాత్మక, మార్పును ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఆచరణాత్మక అభివృద్ధిని తీసుకువచ్చి తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిస్తూ ప్రజాపాలన కొనసాగిస్తున్న ఈ ప్రజా ప్రభుత్వం విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, విద్యా పరిరక్షణకు నడుంగట్టిన సంఘాల ఆలోచనలతో ముందుకు వెళ్లి మానవ అవసరాలు తీర్చే విధంగా, కామన్ స్కూల్ విద్యా విధానాన్ని తెలంగాణలో అమలు చేసే విధంగా ప్రజా ప్రభుత్వానికి సూచనలు చేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి సర్కారు ప్రజా పాలన దశాబ్ద కాలం పాటు ఉండి తెలంగాణ ముఖ చిత్రాన్ని దేశానికే తలమానికంగా నిలిచే విధంగా విద్యారంగాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే విధంగా కృషి చేయాలని ప్రజా ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రజా పాలన విజయోత్సవాలు విజయవంతమై ప్రగతి పతం... సకల జన హితం.. మన ప్రజా ప్రభుత్వం ముందుకు సాగాలని ఆశిద్దాం..

**వ్యాసకర్త**
**- పసుల చంటి**
**అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, విద్యా పరిరక్షణ కమిటీ ఆదిలాబాద్ జిల్లా మాజీ కో కన్వీనర్**

# "ప్రక్రియ కంటే కవిత్వగుణం ముఖ్యం!"

కవిగా, రచయితగా, విమర్శకునిగా, పరిశోధక సేవకునిగా, రాజమండ్రి గౌతమీ గ్రంథాలయం గ్రంథభాండారిగా, ఆత్మీయ స్నేహపరిమళాల్ని పంచిన గంధహృదయునిగా వైవిధ్య పాత్రల సమ్మేళనంతో సన్నిధానం నరసింహాశర్మ గారి జీవనప్రస్థానం సాగుతోంది. పశ్చిమ గోదావరి జిల్లా కుమారదేవంలో 1945 డిసెంబర్ 7న ఆయన జన్మించారు. గౌతమీ గ్రంథాలయంలో నాలుగు దశాబ్దాల పాటు వివిధ హెూదాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు. లెక్కకుమిక్కిలి పరిశోధకులకు గ్రంథాలయ సేవలు అందించారు. 'అతడె గౌతమి, గౌతమి అతడు' అని అద్దేపల్లి రామ్మోహనరావు గారు ప్రస్తుతించేంతగా ఆయన ఆ లైబ్రరీతో మమేకమయ్యారు. సన్నిధానం 'ప్రాణహిత', 'బ్రౌను ఉదాహరణం' కావ్యాల కర్త. 'పాతూరి నాగభూషణం జీవిత చరిత్ర', మధునాపంతుల సత్య నారాయణ శాస్త్రిపై 'మధుస్మృతి', కేంద్ర సాహిత్య అకాడమీ భార తీయ సాహిత్య నిర్మాతలు పరంపరలో 'నేదునూరి గంగాధరం' మోనోగ్రాఫ్ రాశారు. 'ప్రమేయ ఝరి' ఆయన సాహిత్య వ్యాస సంపుటి. ఆరుద్ర, చలసాని ప్రసాద్ తనకి రాసిన లేఖల్ని పుస్తకాలుగా ప్రచురించారు. తెలుగు భాషలో అచ్చు అయిన మొదటి గ్రంథం 'నూరు జ్ఞానవచనాలు' (1747) పునర్ముద్రిం చారు. 'కాశ్మీర్ కీ లోక్ కథాయే', 'పంజాబ్ కీ లోక్ కథాయే', 'నల దమయంతి' హిందీ గ్రంథాలను తెలుగులోకి అనువదించారు. వాడ్రేవు చినవీరభద్రుడు గారు ఒకచోట రాసినట్టుగా ఆయన 'ఎందరో మహాకవుల పద్యాలకు పల్లకిగా జీవిస్తున్న మనిషి.' పండిత శ్రేణికి ఆధునిక కవులకి వారధి వంటి సన్నిధానం ఈ ఏడాది డిసెంబర్ ఏడున ఎనభయ్యో సంవత్సరంలో అడుగిడ నున్నారు. ఆ సందర్భంగా ఆయనతో సంభాషణ.

## సాహిత్యంతో మీకు ఏ వయస్సులో స్నేహం కుదిరింది? అది ఎలా వర్ధిల్లుతోంది?



నా 17వ ఏట అంటే 1962లో దేశభక్తి కవిత్వంగా కొన్ని కంద పద్యాల్ని రాశాను. కేవల పద్యనిర్మాణ సౌందర్యం నుండి నూతన భావభవనంలో ప్రవేశించడానికి కొంత కాలం పట్టింది. పద్యాలు కాక పద్య కవిత్వాలు రాయాలని తెలిసింది. క్రమంగా ఓ వైపు పత్రికల్లో వ్యాసాలు, మరో వైపు పుస్తక రచన సాగాయి. తొలి నాళ్ళలో శ్రీశ్రీ, సి.నా.రె ప్రభావం పడింది. నేదునూరి గంగాధరం, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, మల్లంపల్లి శరభయ్య ప్రోత్స హించారు. కొత్తపల్లి సత్యశ్రీమన్నారాయణ, జయధీర్ తిరుమలరావు, సతీష్ చందర్ల స్నేహ పరిమళాలు ఆఘ్రాణించాను. పరిశోధక వ్యాసాలు రాయడంతోపాటు పరిశోధక సమాచార సేవలు చేయడం, గౌతమీ జ్ఞాన ప్రవాహవేగంలో నిత్యం పునీతమయ్యాను. విభిన్న సాహిత్యాభిప్రాయాలు, భావవైవిధ్యాలూ ఉన్నప్పటికీ ఒక సహజీవన వాతావరణం కొనసాగడం గొప్ప స్థాయి గల అంశం. వైయక్తిక శత్రుత్వం లేకుండా భాషా సాహి త్యాల భావతీవ్రతలు, చర్చలూ ఉండడం రాజమండ్రి ప్రత్యేకత. సాహిత్య విషయాల గురించి సీరియస్‌గా పట్టించుకుని కోర్టులకి వెళ్ళడం మామూలు సంగతి కాదు. సాహిత్య ఆలోచనా వైవిధ్యాలు మానవ విరోధాలు కాకపోవడం ఎంతో ఆహ్వానించదగ్గ విషయం!

# వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం



సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్ కుమారుడు నిఖిల్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కన్నుల పండుగగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సి సంతోష్ మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని, అయ్యప్ప మాల ధారణ వల్ల మహా పుణ్యం లభిస్తుందని, అయ్యప్ప స్వామిని దర్శించుకున్న అయ్యప్ప మాల ధరించిన స్వామివారి కరుణాకటాక్షాలు ఉంటాయని, అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో పురోహితులు నంద బాల శర్మ కౌన్సిలర్లు, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి, అయ్యప్ప కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు అయ్యప్ప స్వాములు మహిళలు చిన్నారులు, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ.....

**– 31 వ రోజు మహోన్నదాన ప్రసాద వితరణలో పడిపూజ మహోత్సవ దాతలు....**



నర్సంపేట ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ స్థానిక నర్సంపేట పట్టణం యందు ఈరోజు 14 డిసెంబర్ 2024 శనివారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ బృందం ఆలయ అర్చకులు దేవిష్ మీశ్రా బృందం పూజ నిర్వహణలో దాతలు మొగుళ్లపల్లి నాగరాజు సునీత దంపతుల పెళ్లిరోజు పిట్టల శ్రీజ, సతీష్, ప్రేమ్ కుమార్ దాలియా దంపతుల కుమారుడు అచ్యుత్ దాలియా ప్రియాంక వివాహం సందర్భం కోదాటి అనిత గోపాలకృష్ణ దంపతుల కూతురు తరుణి జన్మదినం కూచనలత రమేష్ దంపతుల కూతురు హరిని హాసిని జన్మదిన సందర్భంగా మోచే దేవమ్మ జైపాల్ రెడ్డి దంపతుల కుమారుడు శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా లు నూతన వస్త్రాలు స్వీకరించి పడిపూజ పూజా విధానంలో పాల్గొని శిరస్సుపై నైవేద్యం స్వీకరించి శరణు ఘోషతో మాలదల స్వాములకు నైవేద్య ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆలయ చైర్మన్ మాట్లాడుతూ గూగులోతు బద్రు పడిపూజ దాతగా ఉంటూ తన రెండవ కుమార్తె అల్లుడు కి ఈరోజు ఆలయంలో పూలు పండ్లు శుభకార్యం జరుపుకొని పడిపూజలో స్వామివారి కి సేవా కృపను చేస్తూ నైవేద్యం ప్రసాద విత్తన దాతగా ఉన్నారు అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం, ఈశ్వరయ్య, వంగేటి గోవర్ధన్ గుప్తా, చేకిలం కృష్ణమూర్తి, శ్రీరాముల శంకరయ్య, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, వజినేపల్లి శ్రీనివాస్, శింగిరికొండ వేణుగోపాల్, పిన్న రామనాథం, దొడ్డ వేణు, మల్యాల రాజు, గురుస్వాములు, ఆలయ కమిటీ బృందం, ఆలయ అర్చకులు తో పాటు గుమస్తా దేశి రాము,శ్రీధర్, మర్రి రాజులతో పాటు దాతల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు అహార పదార్థాలలో మెనూ మార్పు,

**– పేరన్స్ కమిటి సమావేశం**



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ చిన్నబోయినపల్లి : డిసెంబర్ 14. ఏటునాగార మండల కేంద్రంలోని చిన్న బోయినపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల లో ఈరోజు పేరెంట్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడే నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు , ముఖ్యఅతిథిగా ఏటునాగారం ఎంపీడీవో రాజ్యలక్ష్మి హాజరయ్యారు, ఇట్టి సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పిల్లలో ఆరోగ్యం సక్రమంగా ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని గిరిజన ఆశ్రమ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అనే తేడా లేకుండా అన్ని గురుకుల పాఠశాలలో పౌష్టికాహార విలువలతో కూడిన భోజనం ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో ఈరోజు నూతన మెనూ 4 వారాలు ఒక్కొక్క వారం ఒక్కొక్క విధంగా మెను ను ప్రవేశపెట్టారని ఆయా విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు, అంతేకాకుండా ఒక్కొక్క విద్యార్థికి రోజుకు 45 రూపాయల ఖర్చు గవర్నమెంట్ అందిస్తుందన్నారు ,టెన్త్ క్లాస్ విద్యార్థులకు 1510 రాష్ట్ర ప్రభుత్వం పెంపు చేశారని పేరెంట్స్ కమిటీ వాళ్లకు తెలియజేశారు ,ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు చదువుతోపాటుగా పౌష్టిక ఆహార విలువలను అందజేయడంలో మేము మా వంతు బాధ్యతగా నిర్వర్తిస్తామని ఆయా విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ రాజారాం, పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు సంధ్యారాణి, గ్రామపంచాయతీ కార్యదర్శి కే కృష్ణారావు, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు అందుకున్నా రాంబాబుకు మాల మహానాడు ఆధ్వర్యంలో షాలవాలతో సన్మానం





ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం : డిసెంబర్ 14. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామానికి చెందిన గోస్కుల రాంబాబు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు అందుకున్నాడు. ఈ నెల 8న ఢిల్లీలోని అంబేద్కర్ పంచాక్షరి క్షేత్రంలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానం జరిగింది. భారతీయ దళిత సాహితి అకాడమీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎస్ పి సుమనాక్షర్ చేతుల మీదుగా రాంబాబు అవార్డును అందుకున్నారు. అయితే డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం తోపాటు సామాజిక సేవలో పాల్గొనడం ఇలాంటి అనేక సేవలను గుర్తించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డా. పసుల రామ్మూర్తి రాంబాబు సేవలను గుర్తించి ఎన్నిక చేయడం జరిగింది. ములుగు జిల్లా వ్యాప్తంగా రాంబాబుకు ఒకరికి అవకాశం రావడం మాల మహానాడు సంఘ నాయకులు హర్ష%శీ% వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రాంబాబు తన సేవలను గుర్తించినందుకు పసుల రాంమూర్తి కి కృతజ్ఞతలు తెలిపారు.అవార్డు రావడం తో మరింత బాధ్యత పెరిగింది అని సంఘాన్ని బలోపేతం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మాదరి రామయ్య, వేల్పుల సమ్మక్క,మాదరి రాంబాబు, కాళ్ళ రామకృష్ణ,జూపాక అర్జున్,పెయ్యాల రాకేష్, చిక్కుల వినోద్,గద్దల ప్రణయ్, కర్రి రవి లు పాల్గొన్నారు.

## విందు వేడుకల్లో పాల్గొన్న కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రముఖ ఆర్యవైశ్య నాయకుడు కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విందు వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.బి ప్రభాకర్ మనుమడి 21 రోజు వేడుకల్లో పాల్గొనడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బుక్క శ్రీనివాస్, ఎన్ బి రమేష్, జగ్గయ్యగారి శ్రీనివాస్, కాసోజు సత్యనారాయణ, బాలకిషన్, నేతి శంకర్ తదితరులు

## వృద్ధులకు చలిదుప్పట్లు పంపిణీ చేసిన సిఐ బాబురావు



కొత్తగూడ, గంగారం తెలంగాణ సేన మండలాలలో మావోయిస్టులకు ఎవరైన ఆశ్రయం కల్పిస్తే కఠిన చర్యలు ఉంటాయని... ప్రశాంతంగా ఉన్నాయి రెండు మండలాలలో ఎలాంటి అలజడులు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని మావోయిస్టులకు ఎవరైనా సహాయ సహకారాలు అందిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది చట్టపరమైన తగు చర్యలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేశారు గూడూరు సీఐ బాబురావు గంగారం మండలం వెంకన్న గుంపు గ్రామంలోని వృద్ధులకు చలి తీవ్రత దృష్ట్యా 30 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసిన గూడూరు సీఐ

## అల్లం నారాయణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అందోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చంటిక్రాంతికిరణ్

## విద్యార్థిని విద్యార్థులను ప్రపంచంతో పోటీపడేలాగా తీర్చిదిద్దాలి

**– విద్యార్థుల శారీరక దృఢత్వానికి మానసిక దృఢత్వానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి**

**– మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



చౌటుప్పల్ రిపోర్టర్ రమేష్ డిసెంబర్ 14 :- తెలంగాణ సేన యాదాద్రి భువనగిరి జిల్లా, మునుగోడు నియోజకవర్గం, చౌటుప్పల్ లోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండ్ ఎన్. శుభం ప్రకాష్ ఐపిఎస్ తో కలిసి ప్రారంభించిన. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గురుకుల పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన విద్యార్థినులు సిబ్బంది అనంతరం విద్యార్థినులు వారి తల్లిదండ్రులతో కలిసి హాస్టల్లో భోజనం చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. మెస్ చార్జీల పెంపు అనేది ఎప్పటినుండో ఉన్న డిమాండ్ దానిని మా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది. ఆరోగ్యం బాగుండాలంటే మంచి ఆహారం తీసుకోవాలి ప్రతి విద్యార్థికి శారీరక, మానసిక దృఢత్వం అవసరం మన పిల్లల్ని మనం ఇంట్లో ఎలా చూసుకుంటామో హాస్టల్లో ఉండే పిల్లల్ని సిబ్బంది అలాగే చూసుకోవాలి ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి ప్రభుత్వం విద్యా వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుంది. ప్రతి ఒక్కరు కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి దేశానికి పేరు తేవాలి. కేంద్రంలోని ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాలలో డైట్ చార్జీల పెంపు ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. విద్య వైద్యాన్నికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది మునుగోడు లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేస్తా. మెస్ ఛార్జ్ ల పెంపు చేయడం ఆనందకరం. పిల్లలకు ఆహారం చాలా ప్రాధాన్యం వారికీ నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలి. పిల్లల నైపుణ్యాన్ని గుర్తించి వారికీ ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి విద్యావిధానంలో ప్రముఖ్యమైనది 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు శిక్షణ. వారి భవిష్యత్ తీర్చే బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉంది. పిల్లలకు విద్య పై అవగాహనా కల్పిస్తూ క్రమశిక్షణ తో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ సరోజమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ ఉన్నత పాఠశాలలను సందర్శించిన ఐటీడీఏ పివో



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం : డిసెంబర్ 14. ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఈరోజు ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలుర చల్పాక, మంగపేట మండలంలో ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికల చుంచుపల్లిని సందర్శించి తెలంగాణలోని అన్ని విద్యాసంస్థల్లో కామన్ డైట్ మెనూ ప్రారంభించడాన్ని పరిశీలించారు. వంటగది, భోజన ప్రాంతం మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యాసంస్థల్లో కామన్ డైట్ మెనూ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడాన్ని గమనించారు. తల్లిదండ్రులతో సంభాషించారు ప్రభుత్వ కార్యక్రమాలపై ఈ క్రింది విధంగా వివరించారు. కార్యక్రమాలను పరిశీలించడానికి తరచుగా సంస్థలను సందర్శించాలని అభ్యర్థించారు. 8 సంవత్సరాల తర్వాత ప్రస్తుతం ఉన్న రేటు నుండి 40% ఆహార ఛార్జీల పెంపుదల 16 సంవత్సరాల తర్వాత 200% కంటే ఎక్కువ పెరిగిన కాస్మెటిక్ ఛార్జీలు అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలతో పాటు విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం చాలా ప్రత్యేకంగా చొరవ చూపుతుందన్నారు. యువ భారత ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాన్ని ఏర్పాటు చేయడం వంటి నవల కార్యక్రమాలు విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా, అదనపు పాఠ్యాంశ మౌలిక సదుపాయాలను అందించడంలో నిబద్ధతను చూపుతాయి. నిల్వ లేఅవుట్ యొక్క ప్రామాణీకరణ, వంటగది నేల నిర్వహణ భోజన ప్రాంత నిర్వహణతో పాటు సేకరణ పంపిణీ, ఆహార వడ్డించే పద్ధతులు, ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారిస్తాయి, ఆహారం కలుషితం కాకుండా ఆహార విషం యొక్క అవకాశాలను తొలగిస్తాయన్నారు. - ఈ విధంగా వాగ్దానం చేయబడిన ప్రమాణాలు వ్యవస్థలో నిక్షిప్తమై ఉన్నాయని నిర్ధారించడానికి నుండి అధికారులను నామినేట్ చేయడం ద్వారా సంస్థలను తనిఖీ చేయడానికి నిరంతర శిక్షణ మరియు పర్యవేక్షణ ప్రణాళిక చేయబడింది. ఈ కార్యక్రమం లో రాజ్‌కుమార్, స్టాటిస్టికల్ ఆఫీసర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, శ్రీమతి. పి.సుగుణ , సంబంధిత హెడ్ మాస్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, సిబ్బంది ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంట ఉన్నారు.

# రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు

**– న్యూ కామన్ డైట్ లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్**



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ జగ్గన్నపేట: డిసెంబర్ 14. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ప్రభుత్వ గురుకులాల్లో కాస్మొటిక్ డైట్ చార్జీలు 40 శాతం పెంచడంలో మంత్రి సీతక్క ప్రధాన పాత్ర పోషించారు. ఈ రోజు ములుగు మండలం జగ్గన్నపేట బాలికల గురుకులంలో న్యూ డైట్ లాంచ్ కార్యక్రమాన్ని ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ టీఎస్ దివాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు,200 శాతం కాస్మొటిక్ చార్జీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెంచడంలో మంత్రి సీతక్క ముఖ్య పాత్ర పోషించారు. గతంలో సీతక్క ఎంఎల్ఏ గా ఉన్నప్పుడే జిల్లాలోని గురుకులాల్లో పర్యటించి అక్కడి పరిస్థితులను, సమస్యలను తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి తో మాట్లాడి గురుకులాల సమస్యలను వివరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 40 శాతం డైట్ చార్జీలు,200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచడంలో మంత్రి సీతక్క ముఖ్య పాత్ర పోషించారు. గురుకులాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క తీసుకుతున్న నిర్ణయాలు చాలా సంతోషంగా ఉందని వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యా రంగంలో, క్రీడా రంగంలో రాణించి ములుగు జిల్లాకి,మంత్రి సీతక్క మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమం తరువాత జిల్లా కలెక్టర్ తో మరియు విద్యార్థులతో,వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారులు,గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పౌష్టికాహారం ఉన్నత విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**– తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం : డిసెంబర్ 14. తెలంగాణ గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల బాలికలు ములుగు,ఏటూరు నాగారం నందు తేదీ: 14/12/2024 రోజున తెలంగాణ ప్రభుత్వ ప్రారంభించినటువంటి అన్ని గురుకులాలకు, వసతి గృహాలకు ఒకే విధమైన డైట్ చార్జీలు మరియు కాస్మోటిక్ చార్జీల పెంచినందుకు గాను సహపంక్తి భోజన కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా మా కళాశాల యందు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిరిజన గురుకుల ములుగు జిల్లా సమన్వయకర్త శ్రీనివాస్ రెడ్డి అతిథులుగా యు ఆర్ జె సి ప్రిన్సిపల్ రాజు నాయక్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ .సుమలత, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్. ప్రియాంక, డాక్టర్. శ్రావణ్ ,విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, మా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .రాధిక , బోధన సిబ్బంది బోధనేతర సిబ్బంది అందరూ పాల్గొన్నారు. శ్రీనివాస్ రెడ్డి నూతన కామన్ డైట్ ను ప్రారంభించిన తర్వాత స్టోర్స్ రూంని మరియు వంట గదిని , డైనింగ్ హాల్ నీ పరిశీలించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక. కె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మెస్ మరియు కాస్మోటిక్ చార్జీలను 40% పెంచడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం, దాని ద్వారా మెరుగైన విద్యను అందించడంలో అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు తర్వాత ముఖ్య అతిధులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఉల్లాసభరితమైన వాతావరణంలో వారి యొక్క ప్రతిభా పాటవాలను వెలికితీయడంతో పాటు వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అందుకు అధ్యాపకులు అందరూ సహకరించాలనిఏ ఆహారం అందిస్తున్నానే విషయం తెలుసుకోవడానికి ప్రతి కళాశాల లో బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ విషయం పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయడం కోసమే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్థిని లు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆ తరువాత విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు మాట్లాడుతూ డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలను పెంచినందుకు గాను గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఫెన్సింగ్ క్రీడ లో సిల్వర్ మెడల్ సాధించిన షేక్ నజియా.




ఫెన్సింగ్ క్రీడలో సిల్వర్ మెడల్ సాధించిన షేక్ నజియా.

తెలంగాణ సేన, చండూరు, డిసెంబర్14: నల్లగొండ జిల్లా చండూరు మండలం బంగారుగడ్డ గ్రామానికి చెందిన షేక్ నజియా జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది. ఈనెల 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో జరిగిన,32వ జూనియర్ నేషనల్ ఫినిషింగ్ చాంపియన్షిప్ టోర్నమెంట్లో షేక్ నజియా జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలలో ఫైనల్ కు చేరి, మంచి ప్రతిభ కనబరిచి, సిల్వర్ మెడల్ ని, రెండవ బహుమతిని సాధించడం జరిగింది. ఈ సందర్భంగా చండూరు ఫినిషింగ్ – అకాడమీ వ్యవస్థాపకులు. ఎం.డి.రహమత్ సిల్వర్ పతాకాన్ని సాధించిన క్రీడాకారుని నాజియా కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అలాగే ఎం.డి. రహమత్ మాట్లాడుతూ గ్రామీణలో ఉన్న క్రీడాకారులు ఎంతో నైపుణ్యం కలిగి ఉన్న, వారికి ప్రభుత్వాల నుంచి గాని, మరియు ఇతర ప్రైవేటు సంస్థల నుండి నుండి గాని, ఇలాంటి ప్రోత్సాహాలు లేక నిరుత్సాహంగా ఉన్నారు. అందులో భాగంగా షేక్ నజియా ఒకరు. ఈమె పలు అంతర్జాతీయ,జాతీయ, మరియు రాష్ట్ర స్థాయిలలో బంగారు,వెండి,పథకాలు సాధించినప్పటికీ, ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రోత్సాహం లేక నిరుత్సాహ పడుతున్నారు. ఇకనుండి నైనా ప్రభుత్వాలు, గ్రామీణలలో ఉన్న క్రీడాకారులను, ప్రోత్సహిస్తే , జిల్లాకు, రాష్ట్రానికి దేశానికి,పేరు తెస్తారని ఆయన తెలిపారు.

## ఎంతో మంది మేధావులు చదువుకున్న గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



రిపోర్టర్ కుర్మతి రమేష్ సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 14:- తెలంగాణ సేన యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు బాలుర గురుకుల పాఠశాలలో ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీల ప్రోగ్రాంను ప్రారంభించిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అనంతరం విద్యార్థులతో కలిసి వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ. సర్వేల్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు వేలాదిమంది డిఎస్పీలు, ఐజీలు, ప్రముఖ రాజకీయ నాయకులుగా ఎదిగారు. ప్రభుత్వం ప్రస్తుతం ప్రభుత్వ గురుకుల పాఠశాలల మీద ఎక్కువ నిధులు కేటాయిస్తుంది. సర్వేలు గురుకుల పాఠశాలలో 20 కోట్ల రూపాయలతో అత్యాధునిక హంగులతో ఆడిటోరియం, భోజనశాల నిర్మించాము.. విద్యార్థుల భోజనం పట్ల ఏ ఒక్కరు అశ్రద్ధ చూపిన వార్త ఆయన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం ఎమ్మార్వో, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం...

**- 8 లక్షల మంది విద్యార్థిని, విద్యార్డులకు 470 కోట్ల కేటాయింపు...**
**- 3,943 విద్యాసంస్థలలో మెరుగైన ఆహారాన్ని అందించేందుకు ప్రణాళికలు:మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..**
**- మహేంద్ర హిల్స్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో "కామన్ డైట్ మెనూ" స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ తో కలిసి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...**





కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 14: ప్రభుత్వ వసతి గృహాలతో పాటు సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం 470 కోట్లు కేటాయించిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం మహేంద్ర హిల్స్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో కామన్ డైట్ మెనూ ను స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ తో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3,943 విద్యా సంస్థలలో విద్య నభ్యసిస్తున్న 8 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. ఇందులో 1,025 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా, 313 ఆశ్రమపాఠశాలలు,495 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు( కే. జి.బి.బి.ఎస్) 2,100 సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఉన్నట్లు ఆయన వివరించారు. గడిచిన 8 ఏళ్లుగా అప్పుడు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచాకుండా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందే తడవుగా రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా 40% పెంచిందని అన్నారు. ఎస్.సి,ఎస్.టి,బి.సి,మైనారిటీ విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఆర్థికంగా వెనుక బడిన విద్యార్థినీ విద్యార్థుల కళ్ళలో వెలుగులు నింపాలి అన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించి ఆహార తయారీ నుండి భోజన ఏర్పాట్ల వరకు క్షేత్ర స్థాయిలో మూడు నెలల పాటు శిక్షణ ప్రభుత్వ మానిటరింగ్ ఉంటుందాన్నారు.అదే సమయంలో ఆహార నాణ్యత ప్రమాణాలపై నిరంతరం నిఘా ఉంటుందని ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని వెల్లడించారు. అంతే గాకుండా గడిచిన 16 సంవత్సరాలుగా కాస్మొటిక్ చార్జీలు పెంచక పోవడంతో విద్యార్థినిలు పడుతున్న అవస్థలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా 200% నికి పెంచిందని చెప్పారు . దీంతో పాటు జనవరి ,2025 నుండి అన్నీ ప్రభుత్వ పాఠశాలలతో పాటు వసతి గృహాలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. త్వరలో రాష్ట్రంలోని ఆయా నియోజకవర్గాల్లో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు" ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్ నేటి విద్యార్థులదని అట్టి విద్యార్డులను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. గడిచిన పదేళ్ళ వ్యవధిలో ఉపాధ్యాయుల నియామకాలను నాటి ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లతో పాటు క్యాబినెట్ ఆమోదంతో మేఘా డి.ఎస్.సి ద్వారా ఏక కాలంలో 11,000 ఉపాధ్యాయులను నియమించిందన్నారు.మరో 6000 ఉపాధ్యాయ నియమాకాలు చేపట్టబోతున్నట్లు ఆయన ప్రకటించారు.

### పాఠశాల, జూనియర్ కళాశాలకు 25 లక్షలు

ఇదిలా ఉండగా సాంఘిక సంక్షేమ పాఠశాల మరియు కళాశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తనిఖీలు నిర్వహిస్తుండగా ప్రిన్సిపాల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. చలికాలంలో చల్ల నీటితో స్నానం చెయ్యలంటే పిల్లలు వణికి పోతున్నారని అందుకు గాను సోలార్ వాటర్ హీటర్ తో పాటు కరెంట్ పోయినప్పుడు చదువు కోలేక పోతున్నారని అందుకు గాను ఇన్ వర్టర్ లతో పాటు అదనపు ల్యాబ్ సౌకార్యం కావాలని కోరగా అందుకు స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తక్షణం 25 లక్షలు మంజూరు చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు... ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సాధించిందని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలు కొత్తగా పెంచిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ విద్యార్థినిలతో కూర్చుని సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖాదికారిణి శారద, ప్రిన్సిపాల్ సునీత, ఇందిర లతో పాటు ఆయా పాఠశాల, జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినిలు,వారి వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే శ్రీ గణేష్



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 14: బోయిన్ పల్లి బాపూజీ నగర్ లోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ సంక్షేమ పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన' కామన్ మోనూ డైట్ ప్లాన్ ' ను శనివారం స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ....రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ ఎస్సీ, ఎస్టీ, బిసి ఇలా వేరు వేరు గురుకులాలలో వేరు వేరుగా డైట్ ప్లాన్ ఉండేదని... ఇప్పుడు అలా కాకుండా అన్ని ప్రభుత్వ గురుకులాలలో ఒకే రకమైన డైన్ ప్లాన్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో విద్యార్డులకు సరైన పోషకాహారం అదలేదని.. ఆ పరిస్థితిని మార్చడం కోసమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కారు పిల్లలకు పోషకాహారం అందించాలని డైట్ ప్లాన్ ను అప్‌గ్రేడ్ చేసిందని అన్నారు. ఇప్పటి వరకూ అందించే గుడ్లతో పాటు నెలకు రెండు సార్లు మటన్, నాలుగు సార్లు చికెన్ కూడా విద్యార్డులకు అందించడం జరుగుతుందని తెలిపారు. మార్చిన డైట్ ప్లాన్ ను అనుగుణంగా నిధులు కూడా పెంచడం జరిగిందన్నారు. అందుకే దాదాపు 8 ఏళ్ల తరువాత ప్రభుత్వం విద్యార్డుల పోషణ నిమిత్తం మంజూరు చేసే డైట్ ఛార్జీలను 40 శాతం పెంచిందని, అలాగే విద్యార్డుల కాస్మొటిక్ ఛార్జీలను కూడా రివైజ్ చేస్తూ 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. ఈ పెంచిన ఛార్జీలు ఈ ఏడాది నవంబర్ 1 నుంచే అమలు అవుతున్నాయని అన్నారు. ఈ ఛార్జీల పెంపు వలన ప్రభుత్వం పై ఏడాదికి 470 కోట్ల రూపాయల అదనపు భారం పడినా.. దాదాపు 8 లక్షల మంది విద్యార్డులు లబ్ది పొందుతారని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంక రవీందర్, ముప్పిడి మధుకర్, సి. సంతోష్ యాదవ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి చనిపోయిన గుగులోత్ వీరన్న కు న్యాయం చేయాలి.

**- సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఈ అజయ్ సారధి రెడ్డి**
**- ఎల్ హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమా నాయక్ డిమాండ్**



మహుబాబాద్ టౌన్ (తెలంగాణ సేన) డిసెంబర్ 14 మహబూబాద్ మండలంలోని మల్యాల గ్రామం చోక్ల తండాకు చెందిన గుగులోతు వీరన్న,గత,25సంవత్సరాలుగా,నర్సంపేట,జిల్లా,మండలంలోని అశోక్ నగర్ సైనిక్ స్కూల్లో ఔట్సోర్సింగ్ పిఈటిగా 25 ఏళ్లుగా పనిచేస్తున్న క్రమంలో నిన్న ప్రమాదవశాత్తు గోల్కొండ ఎక్స్ ప్రెస్ లో స్కూల్ పిల్లలను నేషనల్ ప్రోగ్రాం కు వెల్లి వెల్లి వస్తుండగా ప్రమాదవశాత్తు వరంగల్ రైల్వే స్టేషన్ నందు ట్రైన్ యాక్సిడెంట్ అయ్యి చనిపోవడం జరిగింది. గత 25 సంవత్సరాలుగా సైనిక్ స్కూల్లో పనిచేసే పిల్లలను క్షేమంగా తీసుకురావడం కోసం ప్రమాదవశాత్తు మరణించగా అతని కి ముగ్గురు కూతుళ్లు ఒక కుమారుడు ఉండగా అతనికి న్యాయం చేయాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఈ అజయ్ సారధి రెడ్డి ఎల్ హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమా నాయక్ డిమాండ్ చేశారు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం మరియు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అతనికి న్యాయం చేయాలని యశోద గార్డెన్ మహుబాబాద్ ఆర్ సి ఓ ఆఫీస్ సమీపంలో జరుగుతున్న రాస్తారోకో కార్యక్రమానికి కూడా వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న వెలుగు శ్రావణ్ సూర్య బాలాజీ కుటుంబ సభ్యులు బంధువులు ధర్నాలో ఉన్నారు .

## సన్న,దొడ్డు రకం ధాన్యానికి బోనస్ చెల్లించాలి



మహుబాబాద్ రూరల్ (తెలంగాణ సేన) డిసెంబర్ 14 కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకం దాన్యం అమ్ముతున్న రైతులకు బోనస్ వెంటనే చెల్లించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐకేఎస్) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి కొనుగోలు కేంద్రం వద్ద ప్రతినిధి బృందంతో నేడు పరిశీలన చేయడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం మీద ప్రతి రైతుకు వెంటనే బోనస్ చెల్లించాలని, సుమారు గా 70 శాతం మంది రైతులకు బోనస్ ఎందుకు వెంటనే ఇవ్వటం లేదని ఆయన ప్రశ్నించారు. తేమ పేరుతో రైతులను కొనుగోలు కేంద్రాల వద్ద వారాల కొద్ది నిరీక్షణ చేసేటట్టుగా చేయటంసరి కాదని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా శాశ్విత ప్రాతిపదికన నీడ, మంచినీరు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. తూకాలు వెనువెంటనే చేస్తూ ధాన్యాన్ని తరలించాలని ట్రాన్స్పోర్ట్ ఖర్చులు రైతులకు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(%ఖఅజూఎెఎం%)జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల కట్టయ్యలి రైతాంగం సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ సర్వేలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడతామని ఆయన తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య చంద్రయ్య వీరన్న హతిరామ్ రాజు హరి మోహన్ వెంకన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ జోన్ విన్నర్ గా మజ్దూర్ యూనియన్...

**-ట్రేడ్ యూనియన్ గుర్తింపు ఎన్నికలలో మజ్దూర్ యూనియన్ కు మొదటి స్థానం**
**-మజ్దూర్ యూనియన్ కు గుర్తింపు పత్రాన్ని జనరల్ సెక్రటరీ శంకర్ రావు కు అందజేసిన రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్..**



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 14: ట్రేడ్ యూనియన్ గుర్తింపు ఎన్నికలలో సికింద్రాబాద్ జోన్ వ్యాప్తంగా మజ్దూర్ యూనియన్ అధిక్యం ప్రదర్శించి మొదటి స్థానంలో నిలిచింది . ఈ సందర్భంగా శనివారం రైల్ నిలయంలోని జీఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, పిసిపిఓ మోహన్ రాజా గారి చేతుల మీదుగా మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శంకర్ రావు జోనల్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్ లు యూనియన్ గుర్తింపు పత్రాన్ని అందుకున్నారు. ఎన్నికలలో మొదటి స్థానంలో నిలిచినందుకు జనరల్ మేనేజర్ మజ్దూర్ యూనియన్ నాయకులకి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మద్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ శంకర్రావు మాట్లాడుతూ .... రైల్వే కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మద్దూర్ యూనియన్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి దర్, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఉదయ భాస్కర్, కోశాధికారి సరోజినీ రెడ్డి.డివిజనల్ సెక్రెటరీ లు రవీందర్, సంజీవయ్య, బుచ్చిరెడ్డిలతో పాటు మజ్దూర్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపు పథకాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్









మహుబాబాద్ జిల్లా (తెలంగాణ సేన) డిసెంబర్ 14 శనివారం రోజున తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపు పథకాన్ని డైట్ మెనూ చాట్ ఆవిష్కరించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్,మండలం,ముత్యాలమ్మ గూడెం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికల) పాఠశాలలో పథకాన్ని ప్రారంభించి, డైట్ మెనూ చాట్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్,రామనాథ్,కేకన్, ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ మహుబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపు పథకాన్ని డైట్ మెనూ ప్రతి రోజు హాస్టల్లో పెరిగిన మెనుకు అనుగుణంగా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని పౌష్టికాహారం పిల్లలు తీసుకున్నప్పుడే బాగా చదవగలరని మాట్లాడడం జరిగింది జిల్లా వ్యాప్తంగా స్పెషల్ ఆఫీసర్ల తోటి అన్ని హాస్టల్లో నూతనంగా కాస్మొటిక్ డైట్ చార్జీలకు సంబంధించిన చాటును స్పెషలాఫీసర్ల తోటి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎర్రయ్య మహుబాబాద్ ఎంఈఓ, వెంకటేశ్వర్లు, ముత్యాలమ్మ గూడెం వార్డెన్ జయసుధ,మహబూబాద్, గిరిజన,బాలికల, ఆశ్రమం,పాఠశాల హెచ్ఎం నరసయ్య వార్డెన్ సునీత పత్తిపాక బాయ్స్ గిరిజన ఆశ్రమం పాఠశాల హెచ్ఎం కిషన్ విరు నాయాక్ వార్డెన్,సురేష్,ఈ,కార్యక్రమంలో,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## సికింద్రాబాద్ జోన్ విన్నర్ గా మజ్దూర్ యూనియన్

**-ట్రేడ్ యూనియన్ గుర్తింపు ఎన్నికలలో మజ్దూర్ యూనియన్ కు మొదటి స్థానం**
**-మజ్దూర్ యూనియన్ కు గుర్తింపు పత్రాన్ని జనరల్ సెక్రటరీ శంకర్ రావు కు అందజేసిన రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్..**

కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 14: ట్రేడ్ యూనియన్ గుర్తింపు ఎన్నికలలో సికింద్రాబాద్ జోన్ వ్యాప్తంగా మజ్దూర్ యూనియన్ అధిక్యం ప్రదర్శించి మొదటి స్థానంలో నిలిచింది . ఈ సందర్భంగా శనివారం రైల్ నిలయంలోని జీఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, పిసిపిఓ మోహన్ రాజా గారి చేతుల మీదుగా మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శంకర్ రావు జోనల్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్ లు యూనియన్ గుర్తింపు పత్రాన్ని అందుకున్నారు. ఎన్నికలలో మొదటి స్థానంలో నిలిచినందుకు జనరల్ మేనేజర్ మజ్దూర్ యూనియన్ నాయకులకి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మద్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ శంకర్రావు మాట్లాడుతూ .... రైల్వే కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మద్దూర్ యూనియన్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి దర్, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఉదయ భాస్కర్, కోశాధికారి సరోజినీ రెడ్డి.డివిజనల్ సెక్రెటరీ లు రవీందర్, సంజీవయ్య, బుచ్చిరెడ్డిలతో పాటు మజ్దూర్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జయప్రదం చేయండి సిపిఎం జన జాతర బహిరంగ సభను

– (డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్)



చౌటుప్పల్ మండలం: డిసెంబర్ 14 భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలు చౌటుప్పల్ లో డిసెంబర్ 15 16 17 తేదీల్లో నిర్వహించడం జరుగుతుంది 15వ తేదీలో చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో బహిరంగ సభ జరుగుతుంది 16 17 తేదీలో ఎస్ ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ సభ ప్రజా సమస్యలపై నిరుద్యోగులపై రైతు సమస్యలపై జరుగుతుంది రానున్న రోజులలో ఒక గొప్ప కార్యచరణ తీసుకొని ప్రజలందరూ కలుపుకొని ముందుకు వెళుతుందని గ్రామాల్లో రానున్న రోజుల్లో మండలాల్లో ఎ(్రమయం చేస్తామని తెలిపారు ఈ సభకు భారీ ఎత్తున నిరుద్యోగులు రైతులు మహిళలు అందరూ హాజరై ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన పగడాల చంద్రమ్మకు భర్త అంజయ్య సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆరువేల రూపాయలు మంజూరు అయింది. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ చంద్రమ్మకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమ్మ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో బలిక విజయలక్ష్మి, సుర్కంటి దివ్య రెడ్డి, మమత ,మొగిలి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయించుకోవలి: మహ్మదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్ యాదవ్

యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం మహ్మదాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తుల వెరిఫికేషన్ చేస్తున్న పంచాయతీ కార్యదర్శి అమరేందర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహ్మదాబాద్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ముత్యాల విజయ్ కుమార్, మునగాల గోవర్ధన్, మరియు గ్రామ ప్రజలు శ్రీకాంత్ మల్లేష్ ,శ్రీశైలం, రాజు రాములు, సాయిలు తదితరులు పాల్గొన్నారు

## విద్య పై ప్రభుత్వం అధిక శ్రద్ధ: జిల్లా కలెక్టర్ హనుమంతరావు



నాణ్యమైన భోజనంతో పాటు ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం అత్యంత కృషి చేస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం నారాయణపురం మండలంలోని సర్వేలు గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహ విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీల లోగోను ఆవిష్కరించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్ చార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలను ఉపయోగించుకుని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించిందన్నారు. సర్వేలు గురుకుల పాఠశాల లో చదివిన ఎంతోమంది పూర్వ విద్యార్థులు ఐఏఎస్,ఐపీఎస్,డాక్టర్లు,ఇంజనీర్లు వంటి ఉన్నత స్థానాలను చేరుకున్నారన్నారు. ప్రభుత్వానికి,ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. పూర్వ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు అత్యున్నత స్థానాకు చేరుకోవాలన్నారు. అనంతరం సర్వేల్ గురుకుల జూనియర్ కళాశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి కళాశాల వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జైపాల్ రెడ్డి,తాసిల్దార్ ఎం.కృష్ణ,ఎంపీడీవో నరసింహారావు,ఎంఈఓ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ వెంకటేష్,సతీష్ తదితరులు ఉన్నారు.

## ఫోన్ ట్యాపింగ్, లగచర్ల కేసుల్లోనూ కేటీఆర్‌కు నోటీసులు

హైదరాబాద్, డిసెంబరు 14 కటీఆర్ పేరు వినవస్తున్న అన్ని కేసుల్లోనూ త్వరలో ఆయనపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఫార్ములా–ఈ రేసు కేసులో కేటీఆర్‌పై ముందుకు కదలడానికి ఏసీబీకి గవర్నర్ నుంచి ఆమోదం లభించడంతో ఆయన పాత్ర ఉందని చెబుతున్న ఇతర కేసుల్లోనూ పోలీసులు తదుపరి చర్యలు ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ పేరు ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్‌లో లేదు. కానీ, అరెస్టయిన పోలీసు అధికారి ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా ఎప్పుడైనా కేటీఆర్ తదితరుల పేర్లు జత చేసే అవకాశం రాష్ట్ర పోలీసులకు ఉంది. అలాగే, లగచర్ల కేసులోనూ ఇప్పటికే అరెస్టయిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ స్థానిక నేత సురేష్ వాంగ్మూలాలు, ఫోన్ కాల్స్ వివరాలు, ఇతర సాంకేతిక ఆధారాలతో కేటీఆర్ పేరును నిందితుల జాబితాలో చేర్చే అవకాశం ఉంది. ప్రజాప్రతినిధుల అవినీతికి సంబంధించిన కేసుల్లో మాత్రమే గవర్నర్ అనుమతి అవసరం.

# దివ్యాంగులు ప్రత్యేక సామర్థ్యాలు గల వ్యక్తులు

– మంత్రి రాందాస్ అథవాలె




హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : దివ్యాంగులు ప్రత్యేక సామర్థ్యాలు గల వ్యక్తులని కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ సహాయ మంత్రి రామదాస్ అథవాలె అన్నారు. ప్రత్యేక నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకునేందుకు దివ్యాంగుల తల్లిదండ్రులు వారికి మార్గదర్శనం చేస్తూ సహాయపడాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు సికింద్రాబాద్ లోని ఎన్ఐఈపీఐడీ సంస్థకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సహాయాన్ని అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. మేధోపరమైన వైకల్యాలు కలిగిన వారి సాధికారత కోసం సికింద్రాబాద్ లో ఏర్పాటైన జాతీయ సంస్థ – ఎన్ఐఈపీఐడీ ని మంత్రి ఈరోజు సందర్శించి విద్యార్థులకు టీఎల్ఎం (బోధన, అధ్యయన సామగ్రి) కిట్లను పంచిపెట్టారు. దివ్యాంగ జనుల గౌరవాన్నీ, ఆత్మాభిమానాన్నీ కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సమావేశాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో మంత్రి పేర్కొన్నారు. 'వికలాంగులు' అనే పదం స్థానంలో' దివ్యాంగులు' అనే పదాన్ని వినియోగించడం... వైకల్యాలు కలిగిన వారిలోని ప్రత్యేక ప్రతిభను, సమాజానికి వారు అందిస్తున్న తోడ్పాటును గుర్తించడంలో సామాజికపరమైన వైఖరిలో వచ్చిన మార్పునకు సూచన అని కేంద్రమంత్రి అన్నారు. దివ్యాంగుల జీవితాలను మెరుగుపరిచేందుకు మోదీ ప్రభుత్వం అనేక విధానాలను పథకాలను అమలు చేస్తోందని అథవాలె వెల్లడించారు. సంస్థలో అమలవుతున్న కార్యక్రమాలను ప్రశంసించిన మంత్రి, సంస్థ గొప్ప సేవలను అందిస్తోందన్నారు. సామాజిక న్యాయం సాధికారతల మంత్రిత్వ శాఖ ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి, వయోవృద్ధులకు అవసరమైన సేవలను అందించేందుకు సదా సిద్ధంగా ఉందని తెలిపారు. ఎన్ఐఈపీఐడీ సంస్థ డైరెక్టర్ బీవీ రామ్ కుమార్ కేంద్రమంత్రికి స్వాగతం పలికారు. మంత్రి మార్గదర్శనంలో తమ సంస్థ మేధోపరమైన వైకల్యాలు కలిగిన వారికి సేవలందిస్తోందని, మంత్రి సందర్శన సిబ్బంది, తల్లిదండ్రులు, దివ్యాంగుల్లో స్ఫూర్తిని నింపుతుందని హర్షం వ్యక్తం చేశారు సందర్శన సందర్భంగా క్రాస్ డిజెబిలిటీ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (ఒకే వ్యక్తిలో గల పలు వైకల్యాలను గుర్తించి అవసరమైన సహాయాన్ని అందించే కేంద్రం) సహా మంత్రి ఎన్ఐఈపీఐడీ సంస్థ అందిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలని సమీక్షించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులకు అవసరమైన సహాయ సామగ్రిని పంపిణీ చేసిన మంత్రి, వారి తల్లిదండ్రులతో సంభాషించారు. అనంతరం, తెలంగాణా రాష్ట్రంలో అర్హులైన వారికి సాంఘిక న్యాయ, సాధికారత శాఖ పథకాల అమలు తీరుని సమీక్షించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సీనియర్ అధికారులతో అథవాలె సమావేశమయ్యారు. తదనంతరం ఏర్పాటైన పాత్రికేయుల సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి ప్రసంగిస్తూ... షెడ్యూల్డు కులాలు, వెనకబడిన తరగతులు, వయోవృద్ధులు వంటి అణగారిన వర్గాల సంక్షేమం కోసం కేంద్ర సామాజిక న్యాయ, సాధికారతల మంత్రిత్వశాఖ అనేక పథకాలను అమలుచేస్తోందని వెల్లడించారు. పౌరులందరికీ సామాజిక న్యాయం, సమానత, గౌరవం, సమాన అవకాశాలు కల్పించేందుకు శ్రీ మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేశారు. ఆయా పథకాలు విజయవంతంగా అమలయ్యేందుకు అటు రాష్ట్ర ప్రభుత్వ, ఇటు ప్రభుత్వేతర సంస్థల (ఎన్జీవో) సహకారం సమానంగా అవసరమని వ్యాఖ్యానించారు.

# అన్యమతస్థులతో అన్యోన్య బంధం

భిన్న మతాలకు చెందినవారు శాంతి సామరస్యాలతో కలసికట్టుగా జీవించేలా చేయడమెలా? ఇది, ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న మహా సవాళ్లలో ప్రధానమైనది. మత సంబంధమైన అధిక సంఖ్యాక వాదం ప్రాతిపదికన పశ్చిమాసియా, దక్షిణాసియాలలో జాతి%–%రాజ్యాల ఏర్పాటు, ఐరోపా, ఉత్తర అమెరికా దేశాలకు క్రైస్తవేతరుల వలసలు తీవ్ర కలహాలు, తరచు హింసాత్మక ఘర్షణలకు కారణమయ్యాయి. దురహంకారం, ఆధిక్యతా భావన పదే పదే సహనం, పరస్పర అవగాహనపై విజయం సాధిస్తున్నాయి. భిన్న మతాల మధ్య మరింత అవగాహనను పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అమెరికా విద్వజ్ఞుడు థామస్ ఆల్బర్ట్ హోవార్డ్ తన పుస్తకం లో ప్రేరణాత్మకంగా స్పష్టపరిచారు. హోవార్డ్ పుస్తకం ప్రధానంగా క్రైస్తవంపై దృష్టిని కేంద్రీకరించింది. క్రైస్తవ ధర్మశాస్త్రజ్ఞులు ఒకప్పుడు తమ మతమే నిజమైన మతమని సునిశ్చితంగా విశ్వసించేవారు. ఆ విషయమై గట్టిగా వాదించేవారు. ఇరవయో శతాబ్దంలో ఈ ధోరణి క్రమంగా మారింది. ఆధ్యాత్మిక అహంకారానికి పేరుబడిన రోమన్ కేథలిక్ చర్చ్ 1960లలో ఇతర మతాలను అంగీకరించడం ప్రారంభించింది. 1964లో పోప్ జారీ చేసిన ఒక ఆదేశంలో 'వివిధ క్రైస్తవేతర మతాల నైతిక, ఆధ్యాత్మిక విలువలను గుర్తించి, గౌరవించాలని' పేర్కొన్నారు. మతాల మధ్య సంభాషణను ప్రతిపాదించి, ప్రోత్సహించిన ఇద్దరు ప్రముఖ భారతీయుల గురించి హోవార్డ్ తన పుస్తకంలో విపులంగా రాశారు. వారిలో మొదటి వ్యక్తి మొగల్ చక్రవర్తి అక్బర్. 1952లో ప్రముఖ చరిత్రకారుడు మఖన్‌లాల్ రాయచౌధురి రాసిన 'దీన్ ఇ ఇలాహి : అక్బర్ మతం' అనే పుస్తకం ఆధారంగా అక్బర్ గురించి హోవార్డ్ రాశాడు. ఆయన ఉటంకించిన ఆ చక్రవర్తి లేఖ ఒకటి నన్ను బాగా చకితుడిని చేసింది. తన సమకాలికుడు అయిన స్పెయిన్ రాజు రెండవ ఫిలిప్‌కు రాసిన లేఖ అది. యూదులు, ముస్లింలను స్పెయిన్ నుంచి బహిష్కరించిన తరువాత ఆ యూరోపియన్ దేశంలో కేథలిక్ క్రైస్తవ మత విశ్వాసాలు, సిద్ధాంతాలలో సంకుచితత్వం పెరగసాగింది. భారత్ నుంచి స్పెయిన్ నేర్చుకోవాలని రెండవ ఫిలిప్‌కు రాసిన లేఖలో అక్బర్ సూచించాడు. 'ఇక్కడ తాను పుట్టి పెరిగిన, జ్ఞానార్జనకు, స్వీయ జీవన రీతులకు ఆలంబనగా ఉన్న మతాన్ని అనుసరించడంలో కారణాల గురించి ఎవరూ విచారణశీలురు కారు. ప్రతి ఒక్కరూ తమ స్వీయ మత మార్గంలో నడుస్తారు. తద్వారా మానవ మేధ ఉత్కృష్ట లక్ష్యమైన సత్యాన్ని తెలుసుకొనే సాధ్యాసాధ్యాలనుంచి తమకు తాము మినహాయింపబడతారు. ఈ కారణంగా మేము మా దేశంలో అన్ని మతాల ఆచార్యులు, విద్వాంసుల సదస్సులు నిర్వహించి, వారి సునిశితమైన చర్చలు, వివేకదాయక ప్రవచనాలు, ఉజ్వల ఆశంసల నుంచి జ్ఞానవంతులమవుతుంటాము'. మతాల మధ్య సంభాషణను ప్రతిపాదించిన రెండవ మహోన్నత భారతీయుడు స్వామి వివేకానంద. అక్బర్‌కు కొన్ని శతాబ్దాల తరువాత జీవించిన వివేకానంద గురించి హోవార్డ్ సుదీర్ఘంగా రాశారు. 1893లో షికాగోలో జరిగిన సర్వ మత ప్రతినిధి సభలో వివేకానంద ప్రసంగానికి ప్రాధాన్యమిచ్చారు. తొలుత ఆ సభ లక్ష్యాలను ప్రస్తావించి వివేకానంద ప్రసంగ భాగాలను ఉటంకించారు. వాటిలో మొదటిది : 'సకల ప్రపంచానికి సహనాన్ని, విశ్వజనీనతను బోధించే ఒక శ్రేష్టమైన మతానికి చెందినవాడినని నా గురించి చెప్పుకోవడం నాకు ఎంతో గర్వంగా ఉంది. విశ్వ విశాలమైన సహనాన్నే కాక, మేము సమస్త మతాలూ సత్యమైనవే అని ఆమోదిస్తాము. ఈ సమస్త ధాత్రిపైన అసహనానికీ, హింసకు గురి అయిన అన్ని మతాల వారినీ, అన్ని దేశాలకు చెందిన వారిని, వారు శరణార్థులై వచ్చినప్పుడు ఆదరించి, వారికి భద్రత కలిపించిన ఉదారమయమైన మతం మాది అని చెప్పుకోవడానికి నేను గర్విస్తున్నాను'. రెండో ఉటంకింపు మరింత ముఖ్యమైనది: 'మత వైషమ్యం, అంధ విశ్వాసం. దీని భయంకర ప్రవృత్తి అయిన మత విద్వేష మాత్సర్యం ఈ సుందరమైన ధరిత్రిని ఎంతకాలంగానో అంటి పెట్టుకొని ఉండనే ఉన్నాయి. ఇవాళ ఉదయం ఈ మత మహాసభ గౌరవార్థం మోగిన ఘంటా నాదం అన్నిరకాల మత మూర?త్వాన్ని, మత పరమైన హింసాపరత్వాన్ని కత్తితోనో లేదా కలంతోనో సాగించే మత దౌర్జన్యాన్ని, ఒక గమ్యాన్ని ఆశించి గమించే వారి మధ్య వైమనస్యాన్ని తుదముట్టించే మృత్యుఘంటిక అవుతుందని ఆశిద్దాం'. మహాత్మాగాంధీని కదాచిత్తుగా హోవార్డ్ ప్రస్తావించారు. ఆయన మత చింతనను లోతుగా పరామర్శించలేదు. వాస్తవానికి గాంధీ ఒక మత బహుళత్వ వాది. అక్బర్, వివేకానంద కంటే మరింత ప్రగాఢమైన, మౌలికంగా భిన్నమైన మత చింతకుడు. హిందూయేతర మతాలతో ఆయన తన సంభాషణను సాగించడమే కాదు ఒక సామాజిక కార్యక్రమంగా కూడా దాన్ని ఆచరించారు. దక్షిణాఫ్రికాలోను భారత్‌లోను ఆయన నిర్వహించిన సత్యాగ్రహాలు సమస్త ప్రపంచ మతాలకు చెందిన వారిని తమ ప్రభావశీల పరిధిలోకి తీసుకురావడానికి ప్రయత్నించాయి. ఆయన ఆశ్రమాలలో భిన్న మతాలకు చెందినవారు ఉండేవారు. నిరంతరం సన్నిహితంగా, పరస్పర గౌరవాదరాలతో కలసిమెలసి ఉండేవారు. గాంధీ ఆశ్రమాలలో రోజూ జరిగే సర్వ మత ప్రార్థనా సమావేశంలో భిన్న మతాల పవిత్ర గ్రంథాల నుంచి గీతాలు, శ్లోకాలు, సూక్తులు చదివేవారు, గానం చేసేవారు. ఇదొక వినూత్న, మత అనుష్ఠానం. యుద్ధాలతో సంక్షుభితమవుతున్న నేటి ప్రపంచానికి ఆ మానవీయ మతాచరణ ఉపయుక్తత ఎంతో ఉంది. నాస్తికుల వలే కాకుండా మానవ అవగాహనాశక్తికి అతీతమైన ఒక సర్వోన్నత శక్తి, ఒక ఉత్కృష్ట స్ఫూర్తి ఉందని గాంధీ అంగీకరించేవారు. మత విశ్వాసుల వలే కాకుండా తన మతమే భగవంతుడికి ఒక ప్రత్యేక, ఉన్నతోన్నతమైన బాట నిర్మించిందని గాంధీ ఎన్నడూ విశ్వసించలేదు. 1924లో 'భగవంతుడు ఒక్కడే' అన్న వ్యాసంలో ఆయన ఇలా పేర్కొన్నారు: భారతావని నుంచి ఇస్లాం, క్రైస్తవంను తొలగించాలని హిందువులు ఆశించడం ఒక పనికిమాలిన విషయం, అదొక వ్యర్థ వ్యవహారం మాత్రమే అవుతుంది.. అలాగే ముస్లింలు తాము విశ్వసించే ఇస్లాం మాత్రమే ఈ ప్రపంచాన్ని ఏలాలని కోరుకోవడమూ వ్యర్థమే... సత్యం ఏ ఒక్క మతం, ఏ ఒక్క మత గ్రంథం సొంత సొత్తుకాదు. అటువంటి సంకుచితత్వాలను తిరస్కరించిన ఉదాత్తుడు కనుకనే మత మార్పిడులను ఏ మతస్థుడు చేపట్టినా దాని ప్రయోజనాన్ని గాంధీ సంశయించేవారు. 'మిషనరీ కార్యకలాపాల మూల కారణంలో తాము విశ్వసించే మతం తమకే కాదు యావత్ర్పంచానికి నిజమైనది, ఏకైక మోక్ష ప్రదాయిని' అన్న భావన ఉంటుంది. అయితే భగవంతుడు లక్షలాది మార్గాలలో మనకు సామీప్యంలో ఉన్నాడనేదే సత్యం. దీన్ని మనం అర్థం చేసుకోలేకపోతున్నాం. ఈ దృష్ట్యా మిషనరీ కార్యకలాపాలలో నిజమైన వినయం అనేది కొరవడింది. తన గురించి గాంధీ ఇలా చెప్పుకున్నారు: 'ఒక ఆదివాసీ కంటే నేను ఆధ్యాత్మికంగా సమున్నతుడిననే భావన నాకు లేదు. ఆధ్యాత్మిక ఆధిక్యతా భావం చాలా ప్రమాదకరమైనది'. తన సొంత మతానితో పాటు ఇతర మతాలనూ గౌరవించడం, భిన్న మతాల ప్రజలతో స్నేహపూరితంగా ఉండడం అనేది కేవలం గాంధీ వ్యక్తిగత అభీష్టం కాదు అదొక రాజకీయ అనివార్యత కూడా. 1941లో కాంగ్రెస్ సభ్యులు ప్రతి ఒక్కరూ అనుసరించి తీరవల్సిన 'నిర్మాణ కార్యక్రమం' నొకదాన్ని గాంధీ ప్రతిపాదించారు. ఒక చిన్న పుస్తకంలో దాన్ని వివరించారు. ఆ పుస్తకంలో ఆయన ప్రస్తావించిన అంశాలలో అస్పృశ్యత రద్దు, ఖాదీ ప్రచారం, మహిళాభ్యున్నతి, ఆర్థిక సమానత్వాన్ని సాధించడం మొదలైనవి ఉన్నాయి. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే ఈ నిర్మాణ కార్యక్రమంలో మొదటి ప్రాథమికాంశం 'మత సమైక్యత. మత సామరస్యాన్ని సాధించేందుకు మొట్టమొదటి ఆవశ్యకం ప్రతి కాంగ్రెస్‌వాది తన మతం ఏమైనప్పటికీ హిందూ, ముస్లిం, క్రైస్తవ, జోరాష్ట్రియన్ మతాల ప్రతినిధిగా భాసించాలి. భారత్‌లోని కోట్లాది ప్రజల అస్తిత్వంతో మమేకమవ్వాలి. ప్రతి హిందువు, హిందూయేతరుడు ఆ విధంగా ప్రవర్తించాలి. ఇందుకు ప్రతి కాంగ్రెస్‌వాది తన వ్యక్తిగత స్నేహ సంబంధాలలో తన సొంత మతస్థులతో పాటు అన్య మతస్థులను కూడా విధిగా భాగస్వాములుగా చేసుకోవాలి. తన సొంత మతం పట్ల చూపుతున్న గౌరవాన్నే ఇతర మతాల పట్ల కూడా చూపాలి. ఇది గాంధీ సునిశ్చిత విశ్వాసం. దాన్ని ఆయన అంతః ప్రేరణ, చిత్తశుద్ధితో అనుష్ఠానించారు. ఆయన స్నేహితులు, సహచరులలో హిందువులు కానివారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారి జాబితాను చూడండి. ముస్లింలు: అబ్దుల్ కదెర్ బావాజీర్, ఎ.ఎమ్. సచాలియా, అబుల్ కలామ్ ఆజాద్, జకీర్ హుస్సేన్, అసఫ్ అలీ, రైహ్నా త్యాబ్జీబీ క్రైస్తవులు: జోసయ్య ఓల్డ్ ఫీల్డ్, జోసెఫ్ డోక్, సిఎఫ్ ఆండ్ర్యూస్, జె.సి. కుమారప్పబీ మరియెల్ లెస్టర్, రాజ్ కుమారి అమృత్ కౌరబీ పార్శీలు: దాదా భాయి నౌరోజీ, జీవాన్జీ రుస్తోమ్జీ, ఖుర్షీద్ నౌరోజీబీ యూదులు: హెర్మన్ కాలెన్ బాఖ్, సోంజా షెల్సిన్, హెన్రీ పోలక్, ఎల్‌డబ్ల్యు రిట్చ్‌బీ జైనులు: ప్రాణ్ జీవన్ మెహతా, రాయిచంద్‌బీ నాస్తికులు: గోరా (గోపరాజు రామచంద్రరావు).హిందూ పాకిస్థాన్‌ను సృష్టించడానికి ఆరాటపడుతున్న హిందుత్వ సంపూర్ణ పెత్తనం చెలాయించలేకపోతున్నప్పటికీ క్రమంగా ప్రబలమవుతోంది. గాంధీ ప్రబోధించిన, ఆచరించిన మత సమైక్యతా మార్గ స్ఫూర్తిని భారతీయులు పునరుద్ధరించుకోవలసిన అవసరమున్నది. ఇది వారి తక్షణ కర్తవ్యం. మతం పేరిట సొంత దేశాన్ని సాధించుకున్న పాకిస్థానీయులు ఇస్లామిక్ మెజారిటేరియనిజంకు ప్రాధాన్యమివ్వడం ద్వారా మరింత శాంతి కాముకులు అయ్యారా? కనీసం మరింత సంపద్వంతులూ కాలేకపోయారు. శ్రీలంకలోనూ బౌద్ధుల ఆధిపత్య వాదం శాంతి సామరస్యాలకు దారితీయలేదు. ఈ వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని రాజకీయవేత్తలే కాదు సామాన్య పౌరులు సైతం అన్య మతాల వారితో స్నేహ సంబంధాలను పెంపొందించుకోవడం మన ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యం సమున్నత విలువలు, సంప్రదాయాల పునరుద్ధరణకు తప్పనిసరైన తొలి అడుగు అవగలదు.



# అమాంతం పడి.. లేచిన మార్కెట్లు

వారాంతం సెషన్‌లో దేశీయ స్టాక్ మార్కెట్లు అమాంతం పడిపోయి.. తుదకు లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాలతో మొదలైన బిఎస్‌ఇ సెన్సెక్స్ ఇంట్రా ట్రేడింగ్‌లో 1129 పాయింట్లు క్షీణించి 81వేల దిగువకు జారింది. పిఎస్‌బిలు, లోహ, ఫైనాన్సియల్, ప్రయివేటు బ్యాంక్, ఆటో స్టాక్స్ అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. మధ్యాహ్నం తర్వాత సూచీలు అనుహ్యంగా పుంజుకున్నాయి. దీంతో బిఎస్‌ఇ సెన్సెక్స్ 843 పాయింట్లు పెరిగి 82,133 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 80,083 కనిష్ట స్థాయిని తాకింది. ఈ క్రమంలో కనిష్ఠాల నుంచి దాదాపు 2 వేల పాయింట్లు పుంజుకున్నట్లు య్యింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 220 పాయింట్లు పెరిగి 24,768 వద్ద ముగిసింది. ముఖ్యంగా ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభాలకు మద్దతును అందించాయి. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ తప్ప మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి.

# క్రెడిట్ స్కోర్ తగ్గిపోయిందా..?




బ్యాంకులు, ఇతర సంస్థల నుంచి రుణాలు కావాలంటే ముందుగా చూసేది క్రెడిట్ స్కోర్. ఇది బాగుంటేనే రుణాలు సులభతరం అవుతాయి. కానీ చాలా మంది క్రెడిట్ స్కోర్ లేని కారణంగా రుణాలు తిరస్కరిస్తుంటాయి బ్యాంకులు. మరి క్రెడిట్ స్కోర్ తగ్గిపోతే రుణం అందదు. క్రెడిట్ కార్డ్ పరిధిని పెంచడంతో పాటు త్వరగా లోన్ పొందడానికి మంచి క్రెడిట్ స్కోర్ అవసరం. దీనిని CIBIL స్కోర్ అని కూడా అంటారు. ఇది మూడు అంకెల సంఖ్య. ఇది 300 నుండి 900 వరకు ఉంటుంది. ఇది కస్టమర్ సకాలంలో చెల్లింపు తీరును చూపిస్తుంది. ఇప్పటి వరకు మీ పర్సనల్ లోన్, హెూమ్ లోన్, ఆటో లోన్, ఓవర్‌డ్రాఫ్ట్ వినియోగం, సకాలంలో లోన్ రీపేమెంట్ మీ స్కోర్ బాగుండేందుకు కారణం. ఈ స్కోర్ మీరు మీ బకాయిలను సకాలంలో చెల్లించడం కోల్పోయారో లేదో చూపుతుంది. ఈ కారకాలన్నీ మీ క్రెడిట్ కార్డ్ స్కోర్‌ను రూపొందించడంలో సహాయపడతాయి. సాధారణంగా 750 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు మంచిగా పరిగణించబడుతుంది. బ్యాంకులు తక్కువ స్కోర్లు ఉన్న కస్టమర్లను రిస్క్‌గా పరిగణిస్తాయి. బ్యాంకులు ఎప్పుడైనా డిఫాల్ట్ అవుతాయని భావిస్తున్నాయి. అటువంటి పరిస్థితుల్లో బ్యాంకు క్రెడిట్ కార్డ్ పరిమితిని కూడా చాలా సార్లు తగ్గిస్తుంది. మంచి క్రెడిట్ స్కోర్ అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఎక్కువ క్రెడిట్ స్కోర్‌లు ఉన్నవారు తరచుగా తక్కువ వడ్డీ రేట్లతో ఎక్కువ రుణాలను పొందుతారు. ప్రాధాన్య రీపేమెంట్ వ్యవధిని ఎంచుకునే అవకాశం ఉంటుంది. కొన్నిసార్లు బీమా కంపెనీలు కూడా క్రెడిట్ స్కోర్‌ల ఆధారంగా ప్రీమియంలను సెట్ చేస్తాయి. అధిక క్రెడిట్ స్కోర్ ఆటో, ఆరోగ్యం లేదా ఇతర బీమా పాలసీలపై ప్రీమియంలను కూడా తగ్గిస్తుంది. ఎందుకంటే బీమా కంపెనీలు ఎక్కువ స్కోర్లు ఉన్న వ్యక్తులను తక్కువ రిస్క్, డిస్కౌంట్ ప్రీమియంలుగా పరిగణిస్తాయి. కొన్నిసార్లు అలాంటి కస్టమర్లు పాలసీపై 15 శాతం వరకు తగ్గింపును పొందుతారు. మీ క్రెడిట్ స్కోర్ బాగుంటే, రుణం పొందే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి. వారు వడ్డీపై తగ్గింపును కూడా పొందుతారు. ఇది చాలా డబ్బు ఆదా చేస్తుంది. ఉదాహరణకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్ సిబిల్ స్కోర్‌ను బట్టి మారుతూ ఉండే రాయితీ ప్రభావవంతమైన వడ్డీ రేట్లతో హెూమ్ లోన్ సౌకర్యాలను అందిస్తుంది. అలాంటి పరిస్థితుల్లో మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరచుకోవడానికి ఎల్లప్పుడూ ప్రయత్నించండి.

# మార్కెట్‌లోకి విడుదలైన కొత్త రోనిన్ బైక్..



తాజాగా మార్కెట్ లోకి రోనిక్ కొత్త బైక్ ను విడుదల చేసింది. మరి తాజాగా విడుదలైన ఈ బైక్ ధర ఫీచర్స్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ప్రముఖ ఆటో మొబైల్ దిగ్గజం టీవీఎస్ మోటార్ కంపెనీ తాజాగా గోవాలో మోటోసోల్ వేడుకను నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే 4.0 వద్ద టీవీఎస్ రోనిన్ 2025 కొత్త బైకును ఆవిష్కరించింది. ఈ మోటార్ సైకిల్ అప్‌గ్రేడ్ మోడల్ డిజైన్, సెక్యూరిటీ, టెక్నాలజీని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా ఇప్పుడు కొత్త రోనిన్ గ్లేసియర్ సిల్వర్, చార్‌కోల్ ఎంబర్ అనే రెండు కొత్త కలర్స్ ఆప్షన్ లలో లభిస్తోంది. ఈ రెండు కొత్త కలర్ ఆప్షన్లు మునుపటి డెల్టా బ్లూ, స్టార్‌గేజ్ బ్లేజ్ లను రిప్లేస్ చేస్తాయి. అప్‌డేట్ చేసిన రోనిన్ కొత్త గ్రాఫిక్స్, మెరుగైన కనెక్ట్ చేసిన టెక్నాలజీని కలిగి ఉంది.యాంత్రికంగా మారకుండా, రోనిన్ 225 సీసీ సింగిల్ సిలిండర్ పెట్రోల్ ఇంజన్ ను కలిగి ఉంది. 20 బీహెచ్‌పీ, 19.9 ఎన్ఎమ్ టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. అలాగే రోనిన్ మునుపటి లాగే, 5 స్పీడ్ గేర్ బాక్స్ తో వస్తూనే ఉంటుంది. అప్‌డేట్ చేసిన రోనిన్ మిడ్ వేరియంట్ ఇప్పుడు బ్రేక్ కంట్రోలింగ్ మెరుగుపరిచే డ్యూయల్ ఛానల్ ఏబీఎస్‌తో ఒక ప్రధాన అప్‌గ్రేడ్‌ను కలిగి ఉంది. ఈ అప్‌గ్రేడ్ టీవీఎస్ రోనిన్ మూడు వేరియంట్ లలో మరింత తేడాను సూచిస్తుంది. కలర్, గ్రాఫిక్స్ లో మాత్రమే కాకుండా యాక్టివిటీలో కూడా స్పష్టమైన వ్యత్యాసాలను అందిస్తుంది అని టీవీఎస్ తెలిపింది. కాగా టీవీఎస్ మోటార్ కంపెనీ రైడర్‌లకు మెరుగైన స్టోరేజీ పరిష్కారాలను అందించడానికి మోటార్ సైకిల్ లగేజ్ సిస్టమ్స్ తయారీదారుతో జతకట్టింది. ఈ భాగస్వామ్యం విభిన్న రైడింగ్ స్టైల్స్ అవసరాలకు అనుగుణంగా లగేజీ ఎంపికల శ్రేణిని అందిస్తుంది. కస్టమ్ ఫ్రేమ్‌లు, మౌంట్‌లు ప్రత్యేకంగా టీవీఎస్ ద్విచక్ర వాహనాల కోసం అభివృద్ధి చేసింది. రైడర్‌లు స్టైల్, ఫంక్షనాలిటీని కొనసాగిస్తుంది. .

# సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్‌ను ఆవిష్కరించిన టొయోటా కిర్లోస్కర్ మోటర్




టొయోటా కిర్లోస్కర్ మోటర్ ఈరోజు "సెడాన్ టు ది కోర్"గా రూపొందించబడిన పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాన్ని ఆవిష్కరించింది. కార్బన్ న్యూట్రల్ లక్ష్యాలను సాధించడంలో తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనం అధునాతన 5వ తరం హైబ్రిడ్ టెక్నాలజీని కలిగి ఉంది. ఈ కొత్త మోడల్ అత్యాధునికమైన సేఫ్టీ ఫీచర్లు, మెరుగైన ఎక్స్‌టీరియర్స్ మరియు ఇంటీరియర్‌లు, సౌకర్యవంతమైన సాంకేతికత అనుసంధానితతో సాటిలేని అధునాతనతను తెస్తుంది. తద్వారా ఆల్-న్యూ క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనం వినియోగదారుల అంచనాలను మించిన అనుభవాలను అందిస్తుంది. కొత్త మోడల్‌ను ప్రారంభించడంపై టొయోటా కిర్లోస్కర్ మోటర్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ , చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ మసకాజు యోషిమురా మాట్లాడుతూ.. " టొయోటా యొక్క గ్లోబల్ ఎన్విరాన్‌మెంటల్ ఛాలెంజ్ 2050కు అనుగుణంగా అత్యుత్తమమైన మరియు స్థిరమైన చలనశీల ఎంపికలు చేయాలనే టొయోటా లక్ష్యంకు అనుగుణంగా ఆల్-న్యూ క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్‌ను విడుదల చేయటం మా లక్ష్యానికి నిదర్శనం. భారతదేశం కీలకమైన మార్కెట్. మా ఉత్పత్తి వ్యూహం భారతదేశ జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉంటుంది. ఆల్-న్యూ క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్‌ను గ్రీన్ మొబిలిటీ ఆఫర్‌గా పరిచయం చేయడం, భవిష్యత్ కార్బన్ రహిత, సంతోషకరమైన సమాజాన్ని నిర్మించడంలో మా సహకారాన్ని మరింత బలోపేతం చేయడం కొనసాగిస్తుంది " అని అన్నారు. టొయోటా కిర్లోస్కర్ మోటర్ %ఁ% లెక్సస్, సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తదాషి అసజుమా మాట్లాడుతూ.. " స్థిరత్వం మరియు అత్యాధునిక ఆవిష్కరణ మిళితం చేసే వాహనాలను రూపొందించడంలో మా అచంచలమైన నిబద్ధతను పూర్తి కొత్త క్యామ్రీ పనితీరు తెలియజేస్తుంది.

# భారీగా తగ్గిన బంగారం ధరలు



నిన్న మొన్నటి వరకు మహిళలకు షాక్ ఇస్తూ వచ్చింది బంగారం. కొండెక్కి కూర్చున్న గోల్డ్‌ను కొనాలంటే అందరూ భయపడ్డారు. అయితే ఎట్టకేలకు ఊరటను ఇస్తూ పసిడి దిగొచ్చింది. నిన్న మొన్నటి వరకు మహిళలకు షాక్ ఇస్తూ వచ్చింది బంగారం. కొనడం సంగతి పక్కనబెడితే.. ముట్టుకుంటే షాక్ కొట్టింది. కొండెక్కి కూర్చున్న గోల్డ్‌ను కొనాలంటే అందరూ భయపడ్డారు. 80 వేల మార్క్‌కు చేరువలో ఉండటంతో పసిడి వైపు ఫోకస్ తగ్గించారు. వరుసగా బంగారం ధరలు పెరుగుతూ రావడంతో దాని మీద ఇన్వెస్ట్‌మెంట్స్ కాస్త తగ్గాయి. రేట్స్ తగ్గినప్పుడు చూద్దామనే భావన చాలా మంది కస్టమర్స్‌లో కనిపించింది. వాళ్లకు ఊరటను ఇస్తూ ఎట్టకేలకు దిగొచ్చింది పసిడి. ఒక్కరోజు గ్యాప్‌లోనే భారీగా తగ్గింది. మరి.. పసిడి ధరలు ఎలా ఉన్నాయి అనేది ఇప్పుడు చూద్దాం. డిసెంబర్ 13వ తేదీతో పోలిస్తే 14వ తేదీన బంగారం ధరలు భారీగా తగ్గాయి. నిన్నటితో కంపేర్ చేస్తే ఇవాళ గోల్డ్ రేట్‌లో భారీ మార్పు వచ్చింది. శనివారం నాడు 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.79,140గా ఉంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారమైతే రూ.73,100 పలుకుతోంది. ఒక్కరోజు వ్యవధిలోనే రూ.500 వరకు ధరలు తగ్గడాన్ని గమనించొచ్చు. గత కొన్ని రోజులుగా పెరుగుతున్న ధరల నుంచి ఎట్టకేలకు ఇవాల్టితో ఉపశమనం లభించింది. రేట్లలో ఈ మార్పునకు అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులే కారణమని తెలుస్తోంది. గోల్డ్‌తో పాటు సిల్వర్ రేట్స్ కూడా భారీగా పడిపోయాయి. ఇవాళ హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర ఏకంగా రూ.3 వేల మేరకు పడిపోవడం గమనార్హం. కిలో వెండి ధర రూ.1,01,000 దగ్గరకు దిగొచ్చింది. పైన పేర్కొన్న గోల్డ్, సిల్వర్ రేట్స్ డిసెంబర్ 14వ తేదీ పొద్దున 7 గంటల వరకు ఉన్న ధరలు. రేట్స్ ఒక్కోసారి మధ్యాహ్నానికి కూడా మారిపోయే ఛాన్స్ ఉంటుంది. కాబట్టి కొనుగోలు చేసే ముందు స్థానికంగా మరోసారి క్లియర్‌గా తెలుసుకోవడం మంచిది. పైన చెప్పిన రేట్లలో జీఎస్టీ సహా ఎలాంటి పన్నులు కూడా కలపలేదు. టాక్సులు కలిపితే ఇంకాస్త ఎక్కువే ఉంటాయి. ఏరియాలను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయని గ్రహించాలి.


# భారత్‌తో ఎంఎఫ్‌ఎన్‌కు స్విట్జర్లాండ్ కటీఫ్



భారత-స్విట్జర్లాండ్ వాణిజ్య బంధానికి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ద్వంద్వ పన్నుల ఎగవేత నిరోధక ఒప్పందం (డీటీఏఏ)లో భాగంగా భారత్‌కు ఇచ్చిన 'అత్యంత ప్రాధాన్యతా దేశం' (ఎంఎఫ్ఎన్) హెూదా క్లాజును వచ్చే ఏడాది జనవరి 1 నుంచి రద్దు చేస్తున్నట్టు స్విట్జర్లాండ్ ప్రభుత్వం ప్రకటించింది. భారత్.. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవల్‌పమెంట్ (ఓఈసీడీ) గ్రూప్‌లో చేరక ముందే ఏదైనా దేశంతో డీటీఏఏ ఒప్పందం కుదుర్చుకున్నంత మాత్రాన ఆ దేశానికి ఆటోమేటిగ్గా ఎంఎఫ్ఎన్ హెూదా వచ్చినట్టు కాదని గత ఏడాది సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో స్విట్జర్లాండ్ ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. ఈ నిర్ణయంతో రెండు దేశాల కంపెనీలపై పన్నుల భారం పెరగడమేగాక, భారత్‌లో స్విట్జర్లాండ్ పెట్టుబడులపైనా ప్రభావం పడుతుందని భావిస్తున్నారు.

# రాజ్యసభలో చైర్మెన్ వర్సెస్ ప్రతిపక్షనేత

న్యూఢిల్లీ:రాజ్యసభలో శుక్రవారం గందరగోళం నెలకొంది. చైర్మెన్ జగదీప్ ధన్కర్, ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే మధ్య మాటల యుద్ధం కొనసాగింది. అవిశ్వాస తీర్మానంపై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. వాయిదా తీర్మానాలను స్వీకరించాలని కోరాయి. ఆ సమయంలో చైర్‌లో ఉన్న చైర్మెన్ ధన్కర్ మాట్లాడుతూ గడిచిన 30 ఏండ్లలో ఎన్ని సార్లు రూల్ 267 వాడారో తనకు తెలుసని అన్నారు. మీ విజ్ఞతకే ఈ విషయాన్ని వదిలి వేస్తున్నట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో రూల్ 267 కింద వాయిదా తీర్మానాలను ఇచ్చినట్టు ధన్కర్ పేర్కొన్నారు. అయినా ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. చైర్మెన్ ధన్కర్ సీరియస్ అయ్యారు. నేను రైతు బిడ్డనని, ఎలాంటి బలహీనతను ప్రదర్శించబోనని అన్నారు. ఈ దేశం కోసం ప్రాణాలిస్తాను, ఓ రైతు బిడ్డ ఎలా ఈ స్థానంలో కూర్చున్నారన్న విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. మీ వెకిలి చేష్టలు అందరికీ తెలుసని, కానీ నేటి రైతు కేవలం పంటపొలాలకే పరిమితం కాదని తెలిపారు. రూల్స్ చదువుకోవాలని, ఒకవేళ మోషన్ మూవ్ చేస్తే అది 14 రోజులు పడుతుందని అన్నారు. మీరు టైం తీసుకుని వచ్చి చర్చించండి, లేదంటే నేనే మీవద్దకు వచ్చి చర్చిస్తానని తెలిపారు. ఆ సమయంలో ప్రతిపక్ష నేత మల్లిఖార్జన ఖర్గే, ధన్కర్ మధ్య మళ్లీ మాటలు పెరిగాయి. మీరు రైతు బిడ్డ అయితే, నేను ఓ రైతుకూలీ కొడుకునని ఖర్గే అన్నారు. రైతు బిడ్డను అవమానిస్తున్నట్టు మీరు ఆరోపిస్తున్నారని, కానీ నేను ఓ కూలీ బిడ్డను అని మీకు చెబుతున్నానని ఖర్గే అన్నారు. మీరు చేసే ప్రశంసలు వినడానికి మేం సభకు రాలేదని ఖర్గే పేర్కొన్నారు. మీరు ఎటువంటి ప్రశంసలు వినాలనుకుంటున్నారో తనకు తెలుసని ధన్కర్ కౌంటర్ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీ వ్యవహరిస్తున్న తీరు తనను వ్యక్తిగతంగా బాధకు గురిచేస్తోందని ధన్కర్ అన్నారు. తనకు వ్యతిరేకంగా తీర్మానం తీసుకురావడం తప్పు కాదు అని, కానీ రాజ్యాంగ వ్యతిరేకంగా ఆ ప్రక్రియ సాగుతోందని అన్నారు. ప్రతి రోజు చైర్మెన్‌పై ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. తన ఛాంబర్‌కు వచ్చి మాట్లాడాలని, అధికార, ప్రతిపక్ష నేతలతో చర్చకు సిద్ధంగా ఉన్నట్లు ధన్కర్ తెలిపారు. ఆందోళన కొనసాగడంతో సభ సోమవారానికి వాయిదా పడింది.




# కేంద్రం వయనాడ్‌కు రిలీఫ్ ప్యాకేజ్ విడుదల చేయాలి

న్యూఢిల్లీ : గతకొన్నిరోజులుగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో అదానీ ముడుపుల వ్యవహారంపైనా, మణిపూర్ సంక్షోభంపైనా చర్చ జరగాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నా.. కేంద్ర ప్రభుత్వం చర్చకు పెట్టనివ్వడం లేదు. ఉభయ సభల్ని సజావుగా జరగనివ్వడం లేదు. ఈ నేపథ్యంలోనే నిన్న, ఈరోజు లోక్‌సభలో భారత రాజ్యాంగం 75 వార్షికోత్సవం సందర్భంగా చర్చలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సభలో రాజ్యాంగం గురించి పలువురు సభ్యులు ప్రసంగించారు. బహుశా ఈరోజు భారత రాజ్యాంగంపై ప్రధాని మోడీ ప్రసంగించే అవకాశం ఉంది. మరోవైపు శనివారం ఉదయం పార్లమెంటు వెలుపల వయనాడ్ బాధితుల కోసం కేంద్రం రిలీఫ్ ప్యాకేజీని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ, పలువురు ఎంపీలు కలిసి 'జస్టిస్ ఫర్ వయనాడ్' అనే రాసిన బ్యానర్‌ను పట్టుకుని నిరసన తెలిపారు. కాగా, మరోవైపు రాజ్యసభలో ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్‌కి, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో సభ సోమవారానికి వాయిదా పడింది. రాజ్యసభలో 16-17 తేదీల్లో భారత రాజ్యాంగంపై చర్చ జరగనుంది.

# ఇయుతో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్న బ్రెగ్జిట్ మద్దతుదారులు

లండన్: యూరోపియన్ యూనియన్ నుండి బ్రిటన్ బయటకు రావాలని 2016 రిఫరెండమ్‌లో ఓటేసిన వారిలో అత్యధికులు ఇప్పుడు ఆ సింగిల్ మార్కెట్‌తో అనుసంధానం కావాలని కోరుకుంటున్నట్లు తాజాగా ఓ అధ్యయనం వెల్లడించింది. విదేశీ సంబంధాల యూరోపియన్ కౌన్సిల్ నిర్వహించిన ఈ అధ్యయనం తాలూకు నివేదికను రెండు రోజుల క్రితం విడుదల జేశారు. ఇయులో జనాభాపరంగా అయిదు అతి పెద్ద దేశాలైన ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, పోలండ్, స్పెయిన్ తోబాటు బ్రిటన్‌లో దాదాపు తొమ్మిది వేల మందిని సర్వే చేసినప్పుడు ఇయు, బ్రిటన్ మధ్య సన్నిహిత సంబంధాలు ఉండాలన్న డిమాండ గట్టిగా వినిపించిందని అది తెలిపింది.

ఇంగ్లీష్ చానెల్‌కు ఇరువైపలా ప్రజలు ఇయు-బ్రిటన్ మధ్య సంబంధాలను పునస్సమీక్షించాల్సిన అవసరముందనిఈ అధ్యయన నివేదిక పేర్కొంది. అలా అని ఇయులో బ్రిటన్ తిరిగి చేరిపోవాలనుట్లుగా భావించరాదని ఆ నివేదిక తెలిపింది. 2016 బ్రెగ్జిట్ రిఫరెండమ్‌లో 55 శాతం మంది ఇయు నుంచి బ్రిటన్ బయటకు రావాలను డిమాండ్‌కు మద్దతిచ్చారు.

# సామూహిక అత్యాచారం నెట్టింట వైరల్ 8 మంది నిందితులు అరెస్టు

అస్సాం : దేశంలో అత్యాచార ఘటనలు ఆందోళనకరంగా మారాయి. ఓ యువతిని సామూహిక అత్యాచారం చేసి ఆ ఘటన దృశ్యాలను సెల్ ఫోన్‌లో చిత్రీకరించి సోషల్ మీడియాలో షేర్ చేసిన ఉదంతం అస్సాంలో గత నెల జరిగింది. అయితే ఈ దృశ్యాలు పోలీసుల కంటపడటంతో వెంటనే 8మంది నిందితులను అరెస్టు చేశారు. దయచేసి ఈ దృశ్యాలను ఎవ్వరూ వైరల్ చేయొద్దు అని పోలీసులు అందరికీ విజ్ఞప్తి చేశారు. పోలీసుల కథనం మేరకు %ఔ% అస్సాం రాష్ట్రంలో గువాహటీలోని ఓ ఆలయ పరిసరాల్లో గత నవంబరు నెల 17వ తేదీన ఓ యువతిపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆ దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించిన నిందితులు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. అవికాస్తా వైరల్‌గా మారి పోలీసుల దృష్టికి వెళ్లడంతో అత్యాచారానికి పాల్పడిన 8 మంది నిందితులను అరెస్టు చేశారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. అయితే, బాధితురాలు ఎవరు అనే విషయం తెలియాల్సి ఉంది. నిందితుల వయస్సు 18 నుంచి 23 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన సమయంలో నిందితులు మద్యం మత్తులో ఉన్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

ఈ సందర్భంగా ఆ వీడియోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయొద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పండి



న్యూఢిల్లీ: ఏపీ విభజన చట్టంలో పేర్కొన్న విధంగా కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. సీఎం వెంట ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, సురేశ్ షెట్కార్, కావ్య, ఎం.అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్టు రైల్వే శాఖ ప్రకటించిందని సీఎం తెలిపారు. ఆ తర్వాత సైతం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోరుతూ తాను లేఖ రాశానని సీఎం వివరించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అనేది కాజీపేట వాసుల కల మాత్రమే కాదని.. యావత్ తెలంగాణ స్వప్నమని చెప్పారు. అలాగే వికారాబాద్-కృష్ణా స్టేషన్ మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలు మార్గం నిర్మించాలని రైల్వే మంత్రిని కోరారు. ఈ మార్గం నిర్మిస్తే దక్షిణ తెలంగాణలో మారుమూలన వెనుకబడి ఉన్న పరిగి, కొడంగల్, చిట్లపల్లె, టేకల్ కోడ్, రావులపల్లి, మాటూరు, దౌల్తాబాద్, దామరగిద్ద, నారాయణపేట్, మక్తల్ అభివృద్ధి చెందడంతో పాటు తాండూర్ సమీపంలోని సిమెంట్ క్లస్టర్, ఇతర పరిశ్రమల అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. ఈ మార్గంతో వికారాబాద్ జంక్షన్ నుంచి కృష్ణా స్టేషన్ల మధ్య 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని వివరించారు. కల్వకుర్తి-మాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రిని సీఎం కోరారు. కల్వకుర్తి నుంచి వంగూరు-కందుకూరు-దేవరకొండ-చలకుర్తి-తిరుమ లగిరి మీదుగా మాచర్ల వరకు తాము ప్రతిపాదించే నూతన మార్గం ప్రతిపాదిత గద్వాల-డోర్నకల్, ఇప్పటికే ఉన్న మాచర్ల లైన్లను అనుసంధానిస్తుందని సీఎం వివరించారు. ఈ లైన్ నిర్మిస్తే సిమెంట్ పరిశ్రమలతో పాటు అటవీ ఉత్పత్తుల విక్రయానికి ప్రయోజనం కలుగు తుందని తెలిపారు. ఈ లైన్‌తో సికింద్రాబాద్, గుంటూరు, డోన్ సెక్షన్ల మధ్య అనుసంధానత కలిగి శ్రీశైలం వెళ్లే భక్తుల సుల భతర ప్రయాణానికి అవకాశం కల్పిస్తుందని వివరించారు. డోర్నకల్-మిర్యాలగూడ (పాపటపల్లి-జాన్ పహాడ్), డోర్నకల్-గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పున్ణపరిశీలిం చాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు.

# హర్యానాలో 12 గ్రామాల్లో ఇంటర్నెట్ నిలిపివేత



హర్యానా : పంజాబ్, హర్యానా రైతులు పండించిన పంటకు ఎంఎస్‌పి (మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్దమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి శంభు సరిహద్దుల నుంచి 101 మంది రైతులు ఢిల్లీకి పాదయాత్ర చేపట్టనున్నారు. అయితే ఢిల్లీ రైతుల పాదయాత్ర చేపట్టబోయే కొన్ని గంటల ముందే హర్యానా ప్రభుత్వం ఇంటర్నెట్‌ని నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రైతుల ఆందోళనల రీత్యా గ్రామాల్లో ప్రజాశాంతి నెలకొల్పడం కోసం హర్యానాలోని అంబాలా జిల్లాలో 12 గ్రామాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేసింది. డిసెంబర్ 17 వరకు ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేస్తున్నట్లు హెూం శాఖ అదనపు కార్యదర్శి సుమితా మిశ్రా ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, రైతులు సంఘాలు ఇచ్చిన ఆందోళన పిలుపు మేరకు అంబాలా జిల్లాలో ఆందోళనలు, ఉద్రిక్తత వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. ప్రజల ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని హర్యానా అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, సిఐడి, డిప్యూటీ కమిషనర్ అంబాలా జారీ చేసిన ఉత్తర్వులు పేర్కొన్నాయి. రైతుల ఆందోళనల వల్ల ఉద్రికత్త పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున అంబాలాలోని దంగ్‌దేహ్రీ, లె%ఎ%ఘర్, మనక్‌పూర్, దడియానా, బారి ఘెల్, ఛోటీ ఘెల్, లార్సా, కాలు మజ్రా, దేవి నగర్ (హీరా నగర్, నరేష్ విహార్), సద్దోపూర్, సుల్తాన్‌పూర్, కక్రు గ్రామాల్లో ప్రజాశాంతికి విఘాతం కలిగించకూడదనే ఉద్దేశంతో మొబైల్ ఇంటర్నెట్ సేవల్ని నిలివేస్తున్నట్లు హెూంమంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి సుమితా మిశ్రా తెలిపారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి డిసెంబర్ 17తేదీ రాత్రి 11.59 నిమిషాల వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎంఎస్‌పి చట్టబద్ధమైన హామీపై తమతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల ఆందోళన వల్ల ఈ నెలలోనే హర్యానా ప్రభుత్వం 6 నుంచి 9వ తేదీ వరకు ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేసింది.

# ఢిల్లీ పాఠశాలకు బాంబు బెదిరింపు

న్యూఢిల్లీ: ఢిల్లీ పాఠశాలకు శనివారం బాంబు బెదిరింపు వచ్చింది. ఈ వారం దేశ రాజధానిలోని పాఠశాలలకు బెదిరింపు ఇమెయిల్‌లు పంపడం మూడవసారని అధికారులు తెలిపారు. ఉదయం 6:09 గంటలకు ఆర్కే పురం వద్ద బాంబు బెదిరింపు గురించనట్లు తమకు కాల్ వచ్చిందని ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ అధికారి తెలిపారు. అగ్నిమాపక శాఖ, స్థానిక పోలీసులు, డాగ్ స్క్వాడ్‌లు మరియు బాంబు డిటెక్షన్ బృందాలు పాఠశాలకు చేరుకుని సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయని అధికారి తెలిపారు. అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని, అయితే సోదాలు జరుగుతున్నాయని పోలీసు అధికారి తెలిపారు. శుక్రవారం దాదాపు 30 పాఠశాలలకు ఇమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. వాటి ప్రాంగణంలో బహుళ ఏజెన్సీ శోధనను ప్రారంభించింది. దీనికి ముందు సోమవారం కనీసం 44 పాఠశాలలకు ఇలాంటి ఇమెయిల్‌లు వచ్చాయి. సోదాల్లో అనుమానాస్పదంగా ఏమీ కనిపించకపోవడంతో పోలీసులు ఆ బెదిరింపులను బూటకమని ప్రకటించారు.

# రాజ్యాంగమే రక్షణ కవచం ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో మార్చేకుట్ర

న్యూఢిల్లీ: దేశానికి రాజ్యాంగం ఒక రక్షణ కవచమని, దాన్ని బద్దలు కొట్టేందుకు గత పదేండ్లుగా కేంద్రం చేయని ప్రయత్నమంటూ లేదని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా శుక్ర వారం లోక్‌సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆమె మాట్లాడారు. లోక్‌సభలో తొలిసారి ప్రసంగించిన ప్రియాంకా గాంధీ కేంద్రంపై విమర్శనాస్త్రాలు సంధించారు. 'రాజ్యాంగం దేశానికి ఒక సురక్షా కవచం. ఇది దేశ పౌరులకు రక్షణ కల్పిస్తుంది. న్యాయం చేస్తుంది. హక్కులను కాపాడుతుంది. పౌరుల ఐక్యమత్యం, భావ ప్రకటనా స్వేచ్ఛకు కవచం. ఇలాంటి రక్షా కవచాన్ని బద్దలు కొట్టేందుకు బీజేపీ గత పదేండ్లుగా అన్ని రకాల ప్రయత్నాలూ చేయడం బాధాకరం' అని అన్నారు. పదేండ్లుగా అధికారంలో ఉన్న వాళు చాలా పెద్దమాటలే చెబుతూ, రాజ్యాంగం హామీ ఇచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయమనే కవచానికి తూట్లు పొడుస్తున్నారని తప్పుపట్టారు. ఈ ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరుస్తోందని విమర్శించారు. 'రాజ్యాంగం దేశ పౌరులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ భరోసా ఇస్తుంది. అలాంటి రాజ్యాంగాన్ని బద్దలు కొట్టేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారు. ప్రయివేటీకరణతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోన్నది' అని ఎంపీ ప్రియాంకాగాంధీ ఆరోపించారు. కులగణన విషయంలో కేంద్ర సర్కారు అనుసరిస్తున్న వైఖరిపై కూడా ఆమె మండిపడ్డారు. గతంలో కులగణన ఎందుకు చేపట్టలేదని పాలకులు ప్రశ్నిస్తున్నారని, ప్రస్తుతం గురించి అడుగుతుంటే గతం సంగతి దేనికని ఆమె ప్రశ్నించారు. కులగణన జరపకుండా కేంద్రం తప్పించుకుంటోందని విమర్శించారు. కులగణన ఇప్పటి అవసరమని, విధానాల రూపకల్పనకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 'దేశంలో ప్రతి దానికీ బీజేపీ ప్రభుత్వం నెహ్రూ హయాం గురించే మాట్లాడుతోంది. నెహ్రూ హయాంలో అదెందుకు చేయలేదు? ఇదెందుకు చేయలేదని అంటోంది. అధికారంలో లేకున్నా, బతికి లేకున్నా దేశం పూర్తి బాధ్యత నెహ్రూదేనా..?' అని ప్రియాంకా గాంధీ కేంద్ర సర్కారును నిలదీశారు. 'ప్రతిదానికి నెహ్రూ పేరు ఎత్తేవాళు .. దేశం కోసం వాళ్లు ఏం చేస్తున్నారో చెప్పగలరా?' అని ప్రశ్నించారు. దేశంలో జరిగే అన్నింటికీ నెహ్రూనే కారణమని బీజేపీ మాట్లాడుతోందని, ఆయన జ్ఞాపకాలను చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటం, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను ఎవరూ చెరిపివేయలేరని అన్నారు. గత పదేండ్లలో దేశ ప్రగతి కోసం ఏం చేశారో, ఇప్పుడేం చేస్తున్నారో ప్రస్తుత పాలకులు మాట్లాడాలని తెలిపారు. ఇది సంవిధాన్ అని, సంఘ్ బుక్ కాదని విమర్శించారు.

# ప్రపంచ వ్యాప్తంగా 54 మంది జర్నలిస్టులు మృతి

పారిస్ : ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాదిలో 54 మంది జర్నలిస్టులు తమ విధులను నిర్వహిస్తున్నప్పుడు లేదా వారి వృత్తి కారణంగా మృతి చెందారు. వారిలో మూడో వంతు ఇజ్రాయిల్ సైన్యం చేత చంపబడ్డారని గురువారం రిపోర్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ (ఆరెస్ఎఫ్) ప్రచురించిన వార్షిక నివేదికలో పేర్కొంది. పత్రికా స్వేచ్ఛ, ఎన్జీఓల సమాచారం ప్రకారం ఈ సంవత్సరంలో 18 మంది జర్నలిస్టుల మరణాలకు ఇజ్రాయిల్ సాయుధ దళాలు కారణమ య్యాయని తెలిపింది. గాజాలో 16 మంది, లెబనాన్‌లో ఇద్దరు మృతి చెందినట్టు పేర్కొంది. పాలస్తీనా జర్నలిస్టులకు అత్యంత ప్రమాదకరమైన దేశంగా, గత ఐదేండ్లలో (డిసెంబర్ 1 వరకు) ఇతర దేశాల కంటే ఎక్కువ మరణాల సంఖ్య నమోదైందని ఆర్ఎస్ఎఫ్ తన వార్షిక నివేదికలో పేర్కొంది. "జర్నలిస్టులపై ఇజ్రాయిల్ సైన్యం చేసిన యుద్ధ నేరాల"పై ఆ సంస్థ అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ (ఐసీసీ)లో నాలుగు ఫిర్యాదులను దాఖలు చేసింది. అక్టోబరు 2023లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి గాజాలో మొత్తం 145 మందికిపైగా జర్నలిస్టులు మరణించారని, వారిలో 35 మంది విధుల నిర్వహణలో మరణించారని ఆర్ఎస్ఎఫ్ తెలిపింది. 2024లో ప్రపంచవ్యాప్తంగా 104 మంది జర్నలిస్టులు మరణించారని, వారిలో సగానికిపైగా గాజాలో ఉన్నారని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఐ.ఎఫ్.జె) మంగళ వారం ప్రచురించిన ప్రత్యేక నివేదికలో పేర్కొంది. మృతులను లెక్కించడంలో ఉపయోగించే రెండు వేర్వేరు పద్ధతుల కారణంగా ఐ.ఎఫ్.జె, ఆర్ఎస్ఎఫ్ మధ్య గణాంకాలు విభిన్నంగా ఉంటాయి. ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగా జర్నలిస్టులకు హాని చేస్తుందనే నివేదికను ఖండిం చింది. అయితే సైనిక వైమానిక దాడుల్లో కొందరు మరణించారని అంగీకరించింది. ఆర్ఎస్ఎఫ్ గణాంకాల ప్రకారం, డిసెంబర్ 1 నాటికి ప్రపంచవ్యాప్తంగా 550 మంది జర్నలిస్టులు అరెస్టు చేశారు. గత ఏడాది 513 మందిని అరెస్టు చేశారు.

# ఢిల్లీలో తగ్గిన ఉష్ణోగ్రతలు



న్యూఢిల్లీ: శనివారం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 8 డిగ్రీల సెల్సియస్ వద్ద స్థిరపడిందని వాతావరణ కార్యాలయం తెలిపింది. గురువారం నగరంలో కనిష్ట ఉష్ణోగ్రత 4.5ళీ సెల్సియస్‌కు పడిపోవడంతో ఈ శీతాకాలంలో కనిష్ట ఉష్ణోగ్రతను నమోదు చేసింది. ఇదిలా ఉండగా, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) ప్రకారం, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎక్యూఐ) ఉదయం 'పూర్ కేటగిరీ'లో కొనసాగింది. సిపిసిబి ప్రకారం, ఢిల్లీలో శనివారం ఉదయం 7 గంటలకు ఎక్యూఐ 212గా ఉంది. ఢిల్లీలోని అలీపూర్, ఆనంద్ విహార్, బవానా మరియు చాందినీ చౌక్‌లలో ఎక్యూఐ వరుసగా 205, 249, 278 మరియు 168గా నమోదైంది. ద్వారకలో సెక్షన్ 8 ఎక్యూఐ 212, నెహ్రూ నగర్‌లో 247, ఐజిఐ ఎయిర్‌పోర్ట్ (టి3) 247, రోహిణి 253, పూసా 242, ముండ్కా 264 వద్ద నమోదయ్యాయి. గరిష్ట ఉష్ణోగ్రత 23ళీ సెల్సియస్ వద్ద స్థిరపడే అవకాశం ఉందని వాతావరణ కార్యాలయం పేర్కొంది.

# ఎల్‌కే అద్వానీకి అస్వస్థత

న్యూఢిల్లీ: బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ ఆరోగ్యం క్షీణించింది. ఆయన ఢిల్లీలోని అపోలో ఆస్పత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అపోలో వర్గాలు తెలిపాయి. త్వరలో మెడికల్ బులెటిన్ విడుదల కానుంది. 97 ఏళ్ల అద్వానీ చాలా కాలంగా అనారోగ్యంతో ఉన్నారు. గత 4-5 నెలల్లో ఆయన నాలుగోసారి ఆసుపత్రిలో చేరారు. అంతకుముందు ఆగస్టు నెలలో ఆయన ఆసుపత్రిలో చేరారు. జూలై 3న ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేరారు. అంతకుముందు జూన్ 26న ఆయన ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. అతన్ని న్యూరాలజీ విభాగం అబ్జర్వేషన్‌లో ఉంచారు. మరుసటి రోజు అతనికి చిన్న సర్జరీ జరిగింది. కొంత సమయం తర్వాత డిశ్చార్జి అయ్యారు. ఎల్‌కే అద్వానీ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఇన్నిరోజులు తన ఇంట్లోనే ఉంటూ ఏ పబ్లిక్ ఈవెంట్ లో పాల్గొనకుండా ఉండడానికి కారణం ఇదే.

తెలంగాణ సేన



# ఈ రోటీ తింటే షుగర్ సమస్యకి చెక్ పెట్టినట్లే....



ప్రపంచవ్యాప్తంగా దయాబెటిస్ చాలా మందిని పట్టి పీడిస్తుంది. షుగర్ సమస్య చాలా మంది జనాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య. డయాబెటిస్ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఇది నయంకాని వ్యాధి, ఈ వ్యాధి ఉన్న ప్రతిఒక్కరు రక్తంలోని చక్కెర స్థాయిలను బాలన్స్ చేయడం ఒక్కటే దీనికి మార్గం. అలా బాలన్స్ చేయడంలో వారు తీసుకునే ఆహారం ప్రధాన పాత్ర పోషిస్తుంది.ఇలా షుగర్ వ్యాధిని తగ్గించుకోవడానికి లేదా అదుపులో పెట్టుకోవడానికి స్టఫ్డ్ రోటీని తినండి. కచ్చితంగా షుగర్ వ్యాధి తగ్గిపోతుంది..

కావాలసిన పదార్థాలు... రాగి పిండి– 1/2 కప్పు , గోధుమ పిండి– 1/2 కప్పు , నీరు తగినంత, ఉప్పు రుచికి సరిపడేంత తీసుకోవాలి... స్టఫింగ్ కోసం...కాకరకాయ (తరిగిన) – 1 టేబుల్ స్పూన్, మెంతి ఆకులు (తరిగిన) – 2 టేబుల్ స్పూన్లు, బచ్చలికూర (తరిగిన) – 2 టేబుల్ స్పూన్లు, కాలీఫ్లవర్ (తురిమిన) – 2 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి (చిన్నగా తరిగినది) – 1 స్పూన్, అల్లం (తరిగిన) – 1/2 స్పూన్, ఉప్పు– రుచికి సరిపడినంత, నూనె – 1 స్పూన్

తయారు చేయు విధానం... రాగిపిండి అర కప్పు , గోధుమ పిండి అరకప్పు తీసుకోని తగినంత నీళ్లు, ఉప్పు వేసి బాగా మెత్తగా అయ్యేవరకు కలపండి.మీకు కావాలనుకున్న సైజులో పిండిని గుండ్రంగా చేసి పక్కన పెట్టుకోండి.ఇక స్టఫింగ్ కోసం తీసుకున్న కూరగాయలు అన్నింటిని, అల్లం, పచ్చిమిర్చి మరియు ఉప్పు లను వేసి మెత్తగా కలపండి.ఇప్పుడు విభజించిన పిండిలో ఒక భాగాన్ని బాల్ లాగా చుట్టండి.ఈ బాల్ మధ్యలో కొంత స్టఫ్ ను పెట్టండి. పిండిని అన్ని వైపుల నుండి మడిచి మూసివేయండి.

చిటికెడు నూనెను ఉపయోగించి స్టఫ్ మొత్తం రోటీ లోపల కవర్ అయ్యేలా గుండ్రంగా చెయ్యండి.కొంచెం పిండి ఉపయోగించి రోటీ చెయ్యండి. ఒక నాన్ స్టిక్ పాన్ మీద నెయ్యి లేదా నూనెతో కాల్చండి.విభజించిన పిండితో మిగిలిన రోటీలు చెయ్యండి. ఇక రోటీలను తినండి ఖచ్చితంగా షుగర్ వ్యాధి తగ్గిపోతుంది.డయాబెటిస్ కి ఉపయోగపడే, పౌష్టికమైన స్టఫ్డ్ రోటీలను మీరు కూడా ప్రయత్నించండి.

# నిమ్మరసాన్ని ఇలా తాగడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో..



నిమ్మకాయ రంగు అంటే చాలా ఇష్టం ..ఇకపోతే రుచికి పుల్లగా ఉన్న ఈ నిమ్మను చూస్తే ఎవరికైనా నీళ్లు ఊరిపోవాల్సిందే.. అలాంటి నిమ్మకాయను బిరియాని నుంచి సలాడ్ వరకు అన్నిట్లో వాడతారు.. ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఎక్కువగానే ఉన్నాయని అంటున్నారు వైద్య నిపుణులు.. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..పుల్లగా ఉన్న ఈ నిమ్మ వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలుస్తోంది.. ఎన్నో అధ్యయనాలు నిమ్మ పై పరిశోధనలు జరిపి ఎన్నో ఆరోగ్య సూత్రాలను తెలిపారు. శరీరంలో పేరుకు పోయిన అధిక కొవ్వును నిమ్మ ఇట్లే కరిగిస్తుంది..అధిక బరువుతో బాధ పడే వారు నిమ్మరసం తాగితే రక్తసరఫరా మెరుగుపడటంతో పాటు గుండె సంబంధిత సమస్యలు దూరమవుతాయి. మధుమేహంతో బాధ పడే వాళ్లు నిమ్మరసం తాగితే షుగర్ లెవెల్స్ అదుపులోకి వస్తాయి. మానవ శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను ఈ నిమ్మరసం ఇట్లే తొలగిస్తుంది.

. కడుపులో తిప్పడం లేదా షుగర్, బిపి లెవెల్స్ తగ్గినప్పుడు కాసింత నిమ్మరసం తీసుకుంటే వెంటనే ఉపశమనం పొందవచ్చు.శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తుంది.. ఇకపోతే చర్మ రక్షణకు కావలసిన విటమిన్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి.. సి విటమిన్ తో పాటుగా మరి కొన్ని నిమ్మలో ఉంటాయి.. అందుకే నిమ్మ జాతి కాయలు అన్నీ కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి..రోజూ నిమ్మరసం తాగితే మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతత చేకూరుతుంది. వయస్సు పెరిగినా ముడతలు పడకుండా చేయడంలో నిమ్మరసం సహాయపడుతుంది. కలుషిత నీరు తాగి అనారోగ్యం బారిన పడితే నిమ్మరసం తాగితే ఉపశమనం కలుగుతుంది. నిమ్మరసంలో ఉండే సిట్రిక్ యాసిడ్ చిన్న చిన్న రాళ్లను కరిగిస్తుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉండటం వల్లే వైద్యులు నిమ్మరసం తాగాలని సూచిస్తూ ఉంటారు. కడుపులో మంట, మొదలగు జీర్ణాశయానికి సంబందించిన సమస్యల నుంచి ఉపశమనం పొందాలంటే రోజులో ఒకసారి కాసింత నిమ్మరసం తీసుకుంటే మంచిదని అంటున్నారు..

# జుట్టు మందంగా, మెరిసేలా మెంతిని వాడండి



జుట్టు యొక్క మంచి పెరుగుదల చెడు జుట్టును నయం చేయడానికి మెంతులను ఉపయోగించడం అవసరం. చుండ్రు ఉచ్ఛ్వాసంతో పాటు, మెంతులు కూడా జుట్టుకు బలాన్ని ఇస్తాయి. మెంతి వాడకం తెల్ల జుట్టు నుండి బట్టతల వరకు సమస్యలను తొలగిస్తుంది. ఈ రోజుల్లో కాలుష్యం నిండిన వాతావరణం, ఒత్తిడి, హార్మోన్ల మార్పు లేదా అనేక ఇతర సమస్యల వల్ల జుట్టు రాలడం సర్వసాధారణమైంది. ఈ కారణంగా మీ జుట్టు రాలడం, సన్నబడటం, అకాల తెల్లబడటం సమస్య వేగంగా పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో, మెంతులు వాడటం వల్ల మీ జుట్టు మందంగా ఉంటుంది.

మెంతులు మీ జుట్టుకు ఎలా ఉపయోగపడతాయో తెలుసుకోండి. కరివేపాకును 2 టేబుల్ స్పూన్లు నానబెట్టి మెంతులు వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఈ పేస్ట్ ను జుట్టుకు అప్లై చేసిన కొద్ది నిమిషాల తరువాత షాంపూతో కడగాలి. రోజూ వాడటం ద్వారా జుట్టు రాలడం సమస్యను అధిగమిస్తారు. మెంతి గింజలను 1 కప్పులో రాత్రిపూట నానబెట్టండి. ఉదయం, దీన్ని రుబ్బు మరియు 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం మరియు 2 టేబుల్ స్పూన్లు పెరుగు కలపాలి. తరువాత జుట్టు మీద అప్లై చేసి 30 నిమిషాలు అలాగే ఉంచండి. ఆ తర్వాత జుట్టును షాంపూతో కడగాలి. ముసుగు వారానికి 2 సార్లు వాడండి. ఇది చుండ్రు సమస్యను పరిష్కరిస్తుంది.

మెంతి పొడిని వారానికి 2 సార్లు రాయండి. మీ జుట్టు పొడిగా మరియు పొడిగా ఉంటే, అప్పుడు మెంతి గింజలను రుబ్బు మరియు అందులో కొబ్బరి లేదా బాదం నూనె కలపాలి. ఇది జుట్టు మెరిసే మరియు మృదువైనదిగా చేస్తుంది. జుట్టు మందంగా ఉండటానికి, మెంతి గింజల పొడి తయారు చేసి, కొబ్బరి లేదా ఆలివ్ నూనె వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు మీద పూయండి మరియు కొంత సమయం తరువాత కడగాలి. మెంతి గింజలను ఉపయోగించి జుట్టు తక్కువ తెల్లగా ఉంటుంది. జుట్టు యొక్క కండిషనింగ్ చాలా ముఖ్యం. కండిషనింగ్ జుట్టును మృదువుగా, మృదువుగా మెరిసేలా చేస్తుంది. మెంతులను రాత్రిపూట నానబెట్టి ఉంచండి మరియు ఉదయం పేస్ట్ చేయండి. జుట్టులో పెట్టిన తర్వాత కడగాలి. ఈ నేచురల్ కండీషనర్ మార్కెట్లో లభించే ఇతర కండీషనర్ల కన్నా మంచిది.

# మీరు కొన్న తేనె అసలుదా, కల్తీ జరిగినదా.. ఇలా గుర్తించండి..!



కరోనా నేపథ్యంలో ప్రస్తుతం జనాలందరూ తమ శరీర రోగ నిరోధక శక్తిని పెంచుకునే పనిలో పడ్డారు. అందులో భాగంగానే వారు నిత్యం అనేక రకాల పదార్థాలను తీసుకుంటున్నారు. వాటిల్లో తేనె కూడా ఒకటి. తేనెలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దగ్గు, జలుబు, గొంతు ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో తేనె బాగా ఉపయోగపడుతుంది. భారతీయులు ఎంతో పురాతన కాలం నుంచి తేనెను ఉపయోగిస్తున్నారు. అయితే తాజాగా పలు ప్రముఖ బ్రాండ్లు అమ్ముతున్న తేనెపై వివాదం నెలకొంది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ) చేపట్టిన పరీక్షల్లో మన దేశంలోని పలు ప్రముఖ బ్రాండ్లు అమ్మే తేనెలలో చాలా వరకు కల్తీవే ఉన్నాయని గుర్తించారు. అయితే తేనె అనే కాదు నిజానికి మనం ఏ పదార్థం అయినా సరే కల్తీ అయ్యేవి వాడకూడదు. వినియోగదారులుగా మనం పెట్టే డబ్బుకు అసలైన పదార్థాలను వాడే హక్కు ఉంటుంది. దీనిపై అవసరం అయితే మనం కన్‌జ్యూమర్ ఫోరంకు కూడా వెళ్లవచ్చు. అయితే తేనె విషయానికి వస్తే మనం వాడే తేనె అసలుదేనా, కల్తీ జరిగిందా? అనే విషయాన్ని మనం సులభంగా తెలుసుకోవచ్చు. అందుకు కింద సూచించిన టిప్స్ పాటించాలి. అవేమిటంటే.. తేనె కల్తీ జరిగిందా లేదా అన్న విషయాన్ని వెనిగర్ సులభంగా గుర్తిస్తుంది. ఒక గ్లాస్ నీటిలో కొద్దిగా వెనిగర్ కలపాలి. అనంతరం అందులో తేనె వేయాలి. ఆ మిశ్రమంలో నురుగు మొదలవుతుంది. అలా వస్తే ఆ తేనె నకిలీదని గుర్తించాలి. నురుగు రాకపోతే ఆ తేనె ఒరిజినల్ అనే విషయాన్ని గ్రహించాలి.స్వచ్ఛమైన తేనెను నీటిలో కలిపితే పూర్తిగా అందులో కరిగేందుకు టైం పడుతుంది. అలా కాకుండా మీరు కొన్న తేనె వెంటనే నీటిలో పూర్తిగా కలిస్తే దాన్ని నకిలీ తేనెగా గుర్తించాలి. అదేవిధంగా నీటిలో కలిపినప్పుడు తెల్లని మిశ్రమం గనక కనిపిస్తే అప్పుడు కూడా తేనెలో కల్తీ జరిగిందని తెలుసుకోవాలి. తేనెలో ఒక అగ్గిపుల్ల లేదా కాటన్ బడ్‌ను ముంచి వెలిగించాలి. మంట వస్తే ఆ తేనె అసలుదని తెలుసుకోవాలి. అలా కాకుండా కాలిపోతే అది నకిలీ తేనె అని గుర్తించాలి.

# కార్తీక పురాణం -23వ అధ్యాయం



అగస్త్య ముని పల్కెను. అత్రి మునీంద్రా! పురంజయుడు యుద్ధమందు జయమొందిన తర్వాత ఏమి చేసెనో నాకు దెలియజెప్పుము. అత్రి పల్కెను. శత్రు బాధారహితమైన అయోధ్యా పట్టణమందు పురంజయ మహారాజు సమస్త ధనుర్ధారులలో శ్రేష్ఠుడై ఇంద్రతుల్య పరాక్రమవంతుడై సత్యవాదియు, సదాశుచియు, దాతయు, భోక్తయు, ప్రియవాదియు, రూపవంతుడును, అమిత కాంతియుతుడును, సమస్త యజ్ఞకర్తయును, బ్రాహ్మణ ప్రియుడును, ధనుర్వేదమందు వేదములందు శాస్త్రములందు ప్రవీణుడును, పూర్ణిమ చంద్రుడు జనులకు వలె స్త్రీ ప్రియుడును, సూర్యుడు వలె చూడ శక్యముగాని వాడును, శత్రువులను శిక్షించు వాడును, హరిభక్తి పరాయణుడును, బలయుతుడును, కామక్రోధలోభ మోహ మద మాత్సర్యములను జయించిన వాడును, కార్తిక వ్రతము చేత పాపములన్నియు నశింపజేసి కొనిన వాడై యుండెను. ఇట్లున్న పురంజయునకు విష్ణు సేవయందు బుద్ధి జనించి హరిని ఎట్లారాధింతును? ఏ దేశమందు ఏ మాసమందు ఏ క్షేత్రమందు సుఖముగా ఆరాధింతును? ఇట్లని చింతించుచున్న రాజుకు ఆకాశవాణి యిట్లనియె.

ఓ పురంజయా! శీఘ్రముగా కావేరికి పొమ్ము. అచ్చట శ్రీరంగమను దివ్యక్షేత్రమున్నది. అచ్చట శ్రీరంగనాథుడు వసించి యున్నాడు. కాబట్టి సంసారచ్ఛేదమును జేయువాడగు శ్రీరంగ నిలయుని సేవిన్చుమని చెప్పి ఊరకుండెను. ఆ మాట విని రాజు అయోధ్యా పట్టణమును విడిచి తన చతురంగ బలములతోను అనేక క్షేత్రములను తీర్థములను జూచుచు కావేరీ మధ్యనున్న శ్రీరంగము చేరెను. కార్తికమాసమంతయు అచ్చట ఉంది కావేరీ మధ్యము, నివాసముగా గలవాడిన శేష శాయియయిన విశ్వమంగళుడైన శ్రీరంగనాథ స్వామిని పూజించుచు కార్తిక వ్రతమును శాస్త్రోక్తముగా జేసెను. కృష్ణా, కృష్ణాయని గానము చేయుచు గోవిందా, వాసుదేవా యని నిరంతరమూ కీర్తించుచు, విష్ణు పూజా పరాయణుడై స్నాన దాన జప హోమములు దేవాభిషేకములు చేయుచు శేషశాయి శ్రీరంగనాథుని విధియుక్తముగా ఆరాధించి మాసమంతయు ఇట్లు వ్రతము సల్పి మాసాంతమందు ఉద్యాపన చేసి తన పట్టణమును గురించి బయలుదేరెను. మధ్యనున్న దేశములను జూచుచు సమృద్ధమైన తన దేశమునకు పోయి అందున్న అయోధ్యా పట్టణమును జూచెను. ఆ అయోధ్య అనేక రాష్ట్రములకు అలంకారమై సంతోషముతోను, పుష్టితోను గూడిన జనులు గలిగినదియు, దృఢముగా నున్న యంత్రములు గడియలు గలిగినదియు అగడ్తలు గలిగినదియు, గుర్రములతోను, ఏనుగులతోను, రథములతోను నిండియున్నదియు, గృహ గోపురముల వెంట వీధులు గలిగినదియు, అనేక వర్ణములు గల పతాకములు గలదియు, వాయువుచేత చలింప జేయబడుచున్న పతాకములు గలదియు, అనేక భటులు కలదియు అనేక దేశ వాసులతో గూడినదై యుండెను. అచ్చట స్త్రీలు సుందరులును, హంసల వలే, ఏనుగుల వలె నడుచు వారును, చెవుల వరకునుండు విశాల నేత్రములు గలవారును, గొప్ప పిరుదులు గలవారును, సన్నని నడుము గలవారును, బలిసిలావుగా వున్న కుచములు గలవారును, మంచి వస్త్రములు గలవారును, సమస్త భూషణ భూషితలుగా నుండిరి. అచ్చటి వేశ్యలు సంగీతమందు, నృత్యమందు నిపుణులును, సౌందర్యముతోను, లావణ్యముతోను గూడియున్న వారును, నిత్యమానంద యుక్తులు, మదోన్మత్తులును సమస్త స్త్రీ గుణ భూషితలై చూచుటలోను, మాట్లాడుట లోను బహు నేర్పరులై సభలలోను రాజమార్గముల లోను రచ్చలలోను ఆటలాడుచుండువారి యుండిరి.

అచ్చట కుల స్త్రీలు గుణవంతులై సర్వాభరణ భూషితలై పాతివ్రత్య పరాయణలై యుండిరి. ఓ అగస్త్య మునీంద్రా అచ్చటి మనుజులందరు తమ తమ వర్ణాశ్రమ ధర్మములందు ఉండిరి. పురంజయుడిట్లున్న పట్టణమును జూచి సంతోషించెను. 'యధారాజా తథా ప్రజా' అను న్యాయమును బట్టి రాజు న్యాయ వర్తనుడైన ప్రజలును న్యాయమందే యుందురు గదా! పురజనులందరును రాజు వచ్చుటను విని వేలవేలు గూడి ఎదుర్కొనిరి. రాజు మీద పేలాలు పుష్పములు చల్లిరి. రాజు పట్టణమును బ్రవేశించి తన యింటి ముందు ప్రవేశించినది మొదలు ధర్మ యుక్తముగా భూమిని పరిపాలించెను.

తరువాత కుమారులు మనుమలు గలవాడై అనేక భోగములననుభవించి చివరకు కుమారునికి రాజ్యభారమును అప్పగించి తన భార్యతో కూడా వనమునకు పోయి వానప్రస్థాశ్రమమవలంబించి కార్తి వ్రతమును విడువక చేయుచు హరిభక్తిని స్థిరముగా చేసి దానిచేత వైకుంఠ లోక వాసియై సుఖముగా నుండెను. అగస్త్య మునీంద్రా! కార్తిక వ్రతము మహా మహిమ గలది. ఈ కార్తిక ధర్మము హరికి ప్రియకరము. కార్తిక వ్రతమును జేయువాడు పరమ పదమును బొందును. అవశమై చేసినను ఉత్తమగతి పొందును. సమస్త సౌఖ్యములను యిచ్చునదియు, కలికల్మష నాశకారియు నైన కార్తిక వ్రతమును జేయని మనుష్యుడు దుఃఖమును బొందును. హరిభక్తి యుక్తుడై శుచితో ఈ అధ్యాయమును వినువాడు సమస్త పాతకములను నశింపజేసికొని పునరావృత్తి రహితమైన మోక్షమును పొందును.

# లలితా సహస్రనామం పుట్టిన చోటు!



ప్రతి క్షేత్రానికీ తనదైన ప్రత్యేకత ఉంటుంది. అయితే తమిళనాడులోని తిరుమీయచూరు అనేక విశేషాల సమాహారం. శ్రీహరి వాహనమైన గరుత్మంతుడు, సూర్యుడి రథ సారథి అనూరుడు, రామాయణ గాథలోని వాలి సుగ్రీవులతో పాటు శనీశ్వరుడు, యముడు కూడా ఇక్కడే జన్మించారనీ, దివ్యమైన లలితా సహస్రనామం ఆవిర్భవించిన ప్రదేశం ఇదేనని స్థలపురాణం చెబుతోంది. దాని ప్రకారం... పూర్వం దేవతలనూ, మునులనూ పండాసురుడనే రాక్షసుడు హింసిస్తూ ఉండేవాడు. అతని బాధ తప్పించాలని అమ్మవారిని వారు శరణు కోరారు. అప్పుడు శ్రీచక్ర రథంపై రౌద్రమూర్తిగా దిగివచ్చిన ఆదివరాశక్తి ఆ రాక్షసుణ్ణి సంహరించింది. తన రౌద్రం శాంతించడానికి ఆమె తిరుమీయచూరు ప్రాంతంలో తపస్సు చేసింది. వాగ్దేవతలను సృష్టించి, తనను స్తోత్రం చేయమని ఆదేశించింది. ఆ వాగ్దేవతలు పలికిన అమ్మవారి నామాలే శ్రీ లలితా సహస్రనామంగా రూపుదిద్దుకున్నాయి. శ్రీ లలితాంబికగా ఇక్కడ అమ్మవారు కొలువయింది. ఈ ఆలయంలో శివుడు మేఘనాథస్వామిగా దర్శనమిస్తాడు.

అమ్మవారు అలిగి, ముఖం పక్కకు తిప్పుకొంటే, స్వామివారు బుజ్జగిస్తున్నట్టు ఒక విగ్రహం ఈ ఆలయంలో కనిపిస్తుంది. మరెక్కడా కనిపించని ఇలాంటి విగ్రహం వెనుక ఆసక్తికరమైన కథలున్నాయి. కశ్యప ముని, ఆయన భార్యలు వినత, కద్రువ సంతానం కోసం శివుడిని వేడుకున్నారు. వినత, కద్రువులకు చెరో గుడ్డునూ శివుడు ఇచ్చి, ఏడాదిపాటు వాటిని జాగ్రత్తగా కాపాడాలని ఆదేశించాడు. వినత తీసుకున్న గుడ్డు నుంచి ఏడాది తరువాత గరుత్మంతుడు పుట్టాడు. కద్రువకు ఇచ్చిన గుడ్డు ఏ మార్పూ లేకపోవడంతో ఆమె ఆ గుడ్డును పగలగొడుతుంది. అందులో పూర్తిగా ఎదగని బిడ్డ కనిపిస్తాడు. ఆవేదన చెందిన కద్రువ మళ్ళీ ప్రార్థించగా, శివుడు ప్రత్యక్షమై, ఆ బిడ్డ సూర్యుడికి రథసారథి అవుతాడని ఆశీర్వదించాడు. అతడే అనూరుడు లేదా అరుణుడు. కైలాసం వెళ్ళి, శివ దర్శనం కోసం అనూరుడు తపస్సు చేస్తాడు. 'ఊరువులు లేని నువ్వు కైలాసానికి ఎలా వెళ్తావ'ని సూర్యుడు హేళన చేస్తాడు. అనూరుడి తపస్సు ఫలించి, శివుడు దర్శనమివ్వడమే కాకుండా... అతణ్ణి ఎగతాళి చేసిన సూర్యుణ్ణి శపిస్తాడు. దీంతో సూర్యుడు తన తేజస్సును కోల్పోతాడు. శాప పరిహారం కోసం సూర్యుడు ప్రార్థిస్తే, ఏడు నెలల పాటు తననూ, పార్వతినీ ఏనుగుపై ఆకాశంలో ఊరేగించాలని శివుడు ఆదేశిస్తాడు.. ఏడో నెల పూర్తవడానికి కొన్ని నెలల రోజుల ముందు, 'నా శాప విముక్తి సంగతి ఏమయింద'ని శివుణ్ణి సూర్యుడు అడిగాడు. దీనికి ఆగ్రహించిన పార్వతి గడువు పూర్తవకుండా శాప విమోచనం కోరడమేమిటంటూ సూర్యుణ్ణి శపించడానికి లేస్తుంది. ఆమె శాపానికి సూర్యుడు గురైతే లోకమంతా పూర్తిగా అంధకారంలో నిండిపోతుందని గ్రహించిన శివుడు ఆమెను బుజ్జగించి, సూర్యుడికి శాపవిమోచన ప్రసాదిస్తాడు. సూర్యుడికి తన తేజస్సు తిరిగి వస్తుంది. ఆ కథను ప్రతిబింబించేదే ఈ విగ్రహమని స్థలపురాణం చెబుతోంది. గంగాదేవికి శివుడు తలపై... తనకన్నా ఉన్నతమైన స్థానం ఇచ్చాడని పార్వతి అలిగిందనీ, శివుడు ఆమెను బతిమాలాడనీ... ఆ సందర్భాన్ని ఈ విగ్రహం గుర్తు చేస్తుందనీ మరో కథ. ఇలాంటి విశిష్టతలున్న ఈ ఆలయానికి వెయ్యేళ్ళకు పైగా చరిత్ర ఉంది. ఈ గుడి తమిళనాడులోని ముఖ్యపట్టణమైన కుంభకోణానికి సుమారు 35 కిలోమీటర్ల దూరంలో ఉంది. అయిదు అంతస్థుల రాజగోపురంతో సమున్నతంగా కనిపించే ఈ క్షేత్రంలో అనేక ఉప ఆలయాలున్నాయి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332